



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 22 జూన్ 2025 పేజీలు 15


# పేదోడి సొంత ఇంటి కల తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం



**▶▶ ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ▶▶ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

కోటపల్లి మేజర్ న్యూస్ (జూన్ 21): ప్రతి పేదోడి సొంతింటి కల తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం కోట్ పల్లి మండలానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా మండలానికి చెందిన 296మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను సభాపతి అందజేశారు.

ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... పేద ప్రజల సొంతింటి కలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మొదటి విడతలో మంజూరైన ఇండ్లను పూర్తిచేసి గృహప్రవేశాలు నిర్వహించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. మిగతా 3లో

## యోగ అనేది శరీరక వ్యాయామమే కాదు,
## ఒక జీవన విధానం...

**రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 21):యోగా అనేది శారీరక వ్యాయామమే కాదు, ఒక జీవన విధానం అని తెలంగాణా రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్లో జరిగిన యోగా డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, విద్యార్థులతో పాల్గొని రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఆసనాలు వేశారు. మిగతా 3లో

# మీరు జాతిపితలు కారు ద్రోహులు

**▶▶ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ▶▶ ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి**

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 21): బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీ నాయకుడిని జాతిపితతో పోలుసున్నారని వారు జాతిపిత కాదని ద్రోహని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండి పడ్డారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి స్థానిక జేఏసి నేతలు, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, జర్నలిస్టులు, ఉద్యోగ సంఘాల నాయకులతో కలసి ఎమ్మెల్యే పూలవమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి గాంధీజి జాతిపితగా పేరు పొందాడన్నారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్ర సాదన కోసం ఎంతో కృషిచేసిన ప్రొఫేసర్ జయశంకర్ సార్, కొండా లక్ష్మణ్ బాపూజీలు మన జాతిపితలుగా నిలిచారని తెలిపారు. మిగతా 2లో



## రైతు భరోసా నిధులతో 5015 మందికి మేలు

**మేడ్చల్ జిల్లాలో రూ.4.23 కోట్లు జమ - కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూన్ 21): రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతలకు ఆర్థిక అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వం వారికి మరింత స్థిరతను కలిగిస్తోందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. శనివారం రోజున జిల్లాలో 5015 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.4.23 కోట్లు జమ చేసినట్లు ప్రకటించారు. విడతల వారీగా నిధులు బదిలీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, వానాకాలం సాగుకు ముందే రైతులకు భరోసా నిధులు అందజేస్తుండటం చాలా సానుకూల పరిణామమని కలెక్టర్ వ్యాఖ్యానించారు. ఈ పథకం ద్వారా పెట్టుబడి భారం తగ్గి, సాగు మరింత పటిష్టంగా సాగుతుందన్నారు. రైతు భరోసా నిధులు ఖాతాల్లోకి జమ కావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "వానాకాలం మొదలుకాకముందే మాకు నిధులు అందినందుకు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు" అని పలువురు రైతులు స్పందించారు.

## రోడ్డు అభివృద్ధి పనులలో
# వేగం పెంచాలి

**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్‌21 ): రోడ్డు అభివృద్ధి పనులను వేగం పెంచాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మిగతా 2లో

## అర్హులైన ప్రతి లబ్దిదారునికి
# ప్రభుత్వ పథకాలు

**-ఎమ్మెల్యే కాలె యాదయ్య** 2లో



## యోగాతో ఎన్నో ఉపయోగాలు....






మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 21)ః యోగాతో ఎన్నో ఉపయోగాలు అని సీతారాం దూళిపాళ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని పంచవటి కాలనీ యోగా సెంటర్, పంచవటి సాయి లక్ష్మి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా రోడ్ నెంబర్ 19బై 21 మున్సిపల్ పార్కులోని ఘనంగా యోగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫైట్ మాస్టర్లు రామ్ లక్ష్మణ్, కాలనీ సెక్రటరీ విద్యాసాగర్‌రెడ్డి, గౌతమ్ యోగా మాస్టర్, మాస్టర్లు బి. సత్యనారాయణ, ప్రదీప్‌కుమార్, సిని నటులు చత్ర పతి షఫీ, జెమిని సురేష్, అశోక్‌కుమార్, కుమారన్, ప్రమోదిని, భైరవం సినిమా డైరెక్టర్ కనకమేడల, జె. పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## మీర్ పేట్ కార్యాలయంలో అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవ వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 21): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మీర్ పేట్ నగరపాలక సంస్థ కార్యాలయ ముందు మెప్మా ఆధ్వర్యంలో స్టాల్స్ ని ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూన్ 21న యోగా దినోత్సవంగా మొదలైంది, ఇలా యోగ ఖ్యాతి విశ్వా వాయాప్తేమైందినీ కొనియాడారు. ఎన్జీవో టేక్ రైడ్ సబ్బులు రఘు, పురుషోత్తము హార్ట్ ఆఫ్ లీవింగ్ యోగా నిపుణులు వంశీకృష్ణ, పద్మలక్ష్మి, సందీప్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.కార్పొరేషన్ వివిధ శాఖల విభాగాల నుండి యోగ లో 6 గంటల నుండి 8 గంటల వరకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్, మేనేజర్ చంద్రప్రకాష్, రెవిన్యూ అధికారి డి చంద్రశేఖర్ రెడ్డి, ఐ సి టి ఎం సి కె. లక్ష్మయ్య, మహిళా సంఘం సభ్యులు, వార్డ్ ఆఫీసర్లు, పోరుగు సేవల ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 21):అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రెండు లో యోగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా వెంకటరమణ తన సందేశాన్ని వినిపించారు. పతాంజలి యోగ సెంటర్ యోగ గురువులు రాములు బ్రహ్మచారి ఆధ్వర్యంలో యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ సోమేశ్వర్, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు సూల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, గౌరీ శంకర్, సీనియర్ నాయకులు సత్తయ్య, రంగ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అమర్నాథ్, సుధాకర్, తుమ్మల రమేష్, సిద్దాల శ్రీనివాస్, హిందవి కాలనీవాసులు పాల్గొన్నారు.

## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

★ యోగ గురువు ఎండీ సలాం ★ ఆరుట్లలో ఘనంగా యోగా దినోత్సవం



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 21) : యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని యోగ గురువు ఎండీ సలాం అన్నారు. శనివారం ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సలాం గ్రామస్థులకు, చిన్నారులకు యోగా చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక జీవన శైలిలో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారు. యోగా, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయోచ్చన్నారు. రోజూ ఒక గంట సాధన చేయడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ యోగ సాధన కార్యక్రమంలో గ్రామస్థులు కంబాలపల్లి భాస్కర్, ఏర్పుల వీరేశం, జోగు వినోద్, మంకు గణేష్ తో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం



కందుకూరు, మేజర్‌న్యూస్( జూన్ 21):: నేటి నిలకడలేని సమాజంలో మానవుడు నిద్రలేచి నప్పటినుండి రాత్రి పడుకునే వరకు ఎదో పనిలో నిమగ్నమై ఆరోగ్యంపై శ్రద్ధ వహించకుండా శారీరకంగా, మానసికంగా కృంగిపోతున్నారని అందుకే మనిషికి యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం దొరుకుతుందని యోగా శిక్షకులు మల్లికార్జున్ అన్నారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మండల కేంద్రం టంకరి రామ్‌రెడ్డి పంక్షన్ హాల్లో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆద్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా బీజేపీ పంచాయతీ రాజ్ సెల్ కన్వీనర్ మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ ఆనేగౌని అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు జిట్టె రాజేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ..... నిత్య కార్యక్రమాలలో యోగాను చేర్చుకోవాలని అన్నారు. ప్రాశ్చాత్య దేశాలు సైతం యోగాను ప్రతిదినం ఒక సాధనంగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఉచితంగా మందులు లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఒక యోగాసనాల ద్వారానే సాధ్యమవుతుందని వివరించారు. దేశ సంస్కృతిని ప్రపంచానికి చాటుతూ యోగ ఔనత్యాన్ని నలుమూలలకు తెలిసే విధంగా యోగా దినోత్సావాన్ని నిర్వహిస్తున్న ప్రధని నరేంద్రమోడికి కృతజ్ఞతలు తెలిపార. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్, మాజీ ఎంపీటీసీలు మల్లేష్, పద్మపాండు,సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, జిల్లా నాయకులు నల్లబోలు నర్సింహరెడ్డి, కళ్లెం సుధాకర్‌రెడ్డి, గంగుల వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సురసాని భూమిరెడ్డి,చిలుకల రఘునందన్, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షులు కళ్లెం చెన్నారెడ్డి, యువమోర్చ అధ్యక్షులు సామల దయాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి,రాములు, నరేందేర్ ముదిరాజ్, సాయి, సురేష్ నాయక్, అంబటి కృష్ణ, మహేందర్, పాత్రికేయులు సాంబశివరావు,టి.శ్రీనివాస్, సురసాని లక్ష్మారెడ్డి, దేశం మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాపిశెట్టి రాముకు పాలమూరు మట్టి మాణిక్యాల అవార్డు ప్రధానం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 21 ): సమాజ హితమై సాగిన జీవన ప్రయాణంలో సమాజ శ్రేయస్సు కోసం చేస్తున్న పలు సామాజిక, ఆర్థిక సేవలకు గుర్తింపుగా పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, పాపిశెట్టి రాము కు శనివారం పాలమూరు మట్టి మాణిక్యాల అవార్డు ను జె ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిబిఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, జె ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జమ్ముల సతీష్ రెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ. పాలమూరు మట్టి పరిమళాన్ని ప్రపంచానికి చాటే విధంగా జెఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పలువురు అన్నారు. చేపట్టే పలుసేవా కార్యక్రమాలు నిరుపేదలకు అండగా నిలిచి వారికి అందజేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ మాధవరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, శృతిలయ కల్చరల్ అకాడమి చైర్మన్ చిత్తరంజన్ దాస్, బుచ్చయ్య, నితిన్ గౌడ్, శేఖర్ శ్రీను నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి లబ్దిదారునికి

## ప్రభుత్వ పథకాలు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 21) ః అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య, రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ చైర్మెన్ మహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ అన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం,రేవంతన్న భరోసా పథకం కింద నియోజకవర్గంలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ మండలాల్లోని 200మంది మైనార్టీ మహిళలకు, 5మంది క్రిష్టియన్ మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మహిళాసాధికరతే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశానికి మహిళలే ఆదర్శమని, మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం మహిళలకు చేయూతానిచ్చేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువవికాసం వంటి పథకాలు చేపట్టిందన్నారు. ఇల్లు లేని పేదలకు ఇళ్లు కట్టించేందుకు ఇందిరమ్మ పథకంతో ఇల్లు మంజూరు చేసిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. చేవెళ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి మరిన్ని కుట్టు మిషన్ మంజూరు చేయాలని మైనార్టీ చైర్మెన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పోలూష్యన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మైనార్టీ హెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా చైర్మెన్ నవీన్‌రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, కాలె శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బండారి అగిరెడ్డి, పడాల రాములు, మాజీ సర్పంచ్‌లు దవాల్గారి గోపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, జహంగీర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండుయాదవ్, లక్ష్మారెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్,చేవెళ్ల సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ చాన్‌పాషా, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పడాల ప్రభాకర్,నరేందర్, మహేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

### రోడ్డు అభివృద్ధి పనులలో

## వేగం పెంచాలి

**మొదటిపేజీ తరువాయి...** సోమవారం మండలంలోని మన్సాన్ పల్లి చౌరస్తా అభివృద్ధి పనులను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. రహదారి విస్తరణ, సదుపాయాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె పనులలో వేగం పెంచాలని నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఈ అభివృద్ధి పనులు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ డిఈ అనిల్ కుమార్,ఆర్ ఆండ్ బి డిఈ రవీందర్‌గౌడ్ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీరు జాతిపితలు కారు ద్రోహులు




**మొదటిపేజీ తరువాయి...** అలా కాకుండా ఎవరికి వారు జాతిపితలుగా చెప్పుకుంటే ప్రజలు వారిని ఉరితీ స్తారన్నారు. తెలంగాణ కోసం తన జీవితాన్ని దారపోసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని చెప్పుకోచ్చారు. తెలంగాణ ప్రజల కోరిక మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. ఇందుకు బీజేపి నాయకురాలు సుష్మాస్వరాజ్ మద్దతు తెలిపారని అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కాస్త పదేళ్ల బీఆర్ఎస్‌లో దోపిడీకి గురయిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, జేఏసి నేతలు జనార్ధన్, పలు పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంత ఇంటి కల తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్

మొదటిపేజీ తరువాయి...

దేశంలో పేదల కోసం కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే లక్ష్యంతో నాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధి దేశ ప్రజలకు ఎంతో సేవ చేశారని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆశయంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు. అందుకే రాష్ట్రంలోని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన వాళ్ళు వెంటనే పనులను మొదలు పెట్టి పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మొత్తం నాలుగు విడతల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్ధిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్పీకర్ హోదాలో ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 7000 ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని, మన నియోజకవర్గంలో కూడా స్వంత ఇల్లు లేని పేదలందరికి ఏడాదికి కొంతమందికి చొప్పున అందరికి ఇళ్ళను మంజూరు చేయిస్తామని ఆయన తెలిపారు. ఓట్లు వేసిన, వేయనోళ్ళు అనే బేధం లేకుండా రాజకీయాలకు అతీతంగా పేదలకు అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. ఇండ్ల మంజూరు విషయంలో అర్హులైన పేదల గుర్తించి వారి సొంత ఇంటి కలను నెరవేర్చే విదంగా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలతో పాటుగా ఇవ్వని హామీలను కూడా చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు అందరు ఆర్టిసి బస్సులలో ఉచితంగా ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని అదేవిధంగా 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నామని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు కట్టుబడి పని చేస్తుందని తెలిపారు.

ప్రజలందరికీ ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉంటూ నిష్పక్షపాతంగా సేవలందించాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, తహసిల్దార్ శ్రీనివాస్. ఎంపీడీవో డానియల్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# యోగ అనేది శరీరక వ్యాయామమే కాదు, ఒక జీవన విధానం...



మొదటిపేజీ తరువాయి...

ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ..యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని ఆచరించాలన్నారు. యోగా అనేది శారీరక వ్యాయామమే కాదు, ఒక జీవన విధానమని నేను రోజు యోగా చేస్తానని తెలిపారు.యోగాను నిత్యం సాధన చేయడం ద్వారా మనిషిలో ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చని శారీరకంగా కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో యోగా పట్ల ప్రజలలో ఆసక్తి బాగా పెరిగిందని ఎక్కువ మంది యోగాను చేస్తున్నారని పేర్కొన్నారు.

భారతదేశంలో 2500 సంవత్సరాల క్రితం పతంజలి మహర్షి ద్వారా యోగ వెలుగులోకి వచ్చిందని ఆయన అన్నారు. ఐక్యరాజ్యసమితి యోగా ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని పేర్కొన్నారు.యోగాను అన్ని వయసుల వారు చేయవచ్చని, స్వంతంగా కంటే గురువుల మార్గదర్శకంలో చేస్తే ఎక్కువ ఫలితాలు ఉంటాయని ఆయన అన్నారు.యోగాను మీ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా, మానసికంగా ప్రశాంతంగా జీవిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం




ప్రసాద్ కుమార్ ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, డి ఎస్ పి శ్రీనివాస్ రెడ్డి, యువజన క్రీడల అభివృద్ధి శాఖ అధికారి (ఇంచార్జి) మహమ్మద్ అబ్దుల్ సత్తార్, ఎల్ డి ఎం యాదగిరి ,అయుష్ సునీత , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉండడానికి ప్రతి ఒక్కరు యోగాసనాలు వేయాలి

## సెయింట్ పాల్స్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ కుమార్



**ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జూన్,21):**ఆరోగ్యంగా ఉండడానికి యోగాసనాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని ప్రతి విద్యార్థిని, విద్యార్థులు ఉదయం వేళలో యోగాసనాలు వేసి తమ ఆరోగ్యాన్ని తామే కాపాడుకోవాలని విద్యార్థులకు సెయింట్ పాల్స్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ కుమార్ సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఔషపూర్‌లో గల సెయింట్ పాల్స్ హై స్కూల్ లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాసాధకులు విద్యార్థినీ, విద్యార్థులతో యోగాసనాలు వేయించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ యోగ అనేది నిత్యజీవితంలో ఎంతో ఉపయోగకరమైనదని, ఒత్తిడిని దూరం చేసి మానసిక ఆనందాన్ని, శారీరకంగా దృఢంగా మార్చేందుకు, ఆరోగ్యంగా ఉండేందుకు దివ్య ఔషధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పాల్స్ స్కూల్ డైరెక్టర్లు విజయ్ చంద్ర, వరప్రసాద్, లక్ష్మీనారాయణ, శ్రావణ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిభ భారతి పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇఓ అంజయ్య

- పరిసరాలను శుభ్రంగా ఉంచాలి.
- క్రమశిక్షణ కల్గియుండాలి.



మర్పల్లి మేజర్‌న్యూస్ (జూన్21)

వర్షాకాంలలో అంటువ్యాధులు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనీ కాచివడపోసిన నీటినే తాగాలనీప్రతి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల జాగ్రత్తగా వ్యవరించాలనీ ఆయనతెలిపారు.మర్పల్లి మండల కేంద్రంలోని ప్రతిభ భారతీ పాఠశాలను ంఇఓ అంజిలయ్యఅకస్మికంగా తనిఖీ చేశారు రికార్డులను తనిఖీ చేశారు ,విద్యార్థులతో విద్యావిషయా లపే ఆరా తీశారు ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో మెలగాలనీ వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనీ ఆయన తెలిపారు.మర్పల్లి మండలానికి 16 మంది కొత్త ఉపాధ్యాయులను తీసుకొచ్చామనీ ఘనపూర్‌లో మూత పడ్డ పాఠవాలను తెరిపించి అక్కడ ఉపాధ్యాయురాలును నియమించినట్లు ఆయన తెలిపారు.మర్పల్లి మండలంలలోని అన్ని పాఠవాలలకు పేంటింగ్ వేయించినుట్లు వారు తెలిపారు.ప్రజాప్రతి నిధులు అందరి సహాకారంతో విద్యాభి వృద్ధికి కృషి చేస్తాననీ ఆయన తెలిపారు.ప్రతి పాఠశాలకు బుక్స్ నోట్ బుక్స్,కరూకదుస్తులు పంపిని చేసినుట్ల ఆయన తెలిపారు.ఉపాధ్యాయులు ముందుగా సమాచారము లేకుండా డుమ్మాలు కొడుతే శాఖపరమైనా చర్యలు తప్పవనీ ఆయన తెలిపారు.

# విద్యార్థులు చదువులో ఏకాగ్రత పెంచుకోవడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుంది

## - అంజని పాఠశాల చైర్మన్ సామల సందీప్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 21) : ప్రతి విద్యార్థి చదువులో ఏకాగ్రత పెంచుకోవడానికి యోగా ఉపయోగపడుతుందని ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, అంజని పాఠశాల చైర్మన్ సామల సందీప్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ నారపల్లి పరిధిలోని అంజని పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని విద్యార్థులకు సూచించారు. యోగా విద్యార్థులలో ఏకాగ్రతను మెరుగుపర్చుకోవడానికి ఉపయోగ పడుతుందని, విద్యార్థులు యోగ దినచర్యలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు రమేష్ చారీ, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి, సత్యనారాయణ, విజయ్ భాస్కర్ రెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



యోగా శిక్షకులను సన్మానించిన సామల సందీప్ రెడ్డి.

# ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 21): 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని కందుకూరు మండలంలోని నేదునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. శనివారం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పీడీ ఎండి అబ్దుల్లా ఆసనాలతో విద్యార్థుల్లో యోగా స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ..ప్రతి రోజు యోగ సాధనతో మానసిక, శారీరక దృఢత్వం కలుగుతుందని అన్నారు.యోగసనాల ద్వారా శరీరంలోని రుగ్మతలు పోగొట్టే లక్షణాలు కలిగి ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజు యోగాను అభ్యసించి ఆరోగ్యంగా జీవిద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు




విజయ్ మోహన్‌రెడ్డి,సురేష్, గ్లోరి, కౌసల్య, శ్రీవాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

★అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని అమృత్‌సరోవర్ భాగంగా మండలంలోని కొత్తూర్ పెద్ద చెరువు కట్టపై స్వయం సహాయక సంఘాలు, ఉపాధి హామీ కూలీలలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఆర్‌డివో శ్రీలత పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి రోజు అందరూ యోగా చేయాలని, దనితో మానిసిక, శారీరకతతో ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డివో సుభాషిని, ఎంపీడీవో సరిత, గ్రామపంచాయతీ కార్యదర్శి ఈశ్వరి, ఏపీవో రవిందర్‌రెడ్డి, ఏపీఎం కవిత, ఈసీ సుగుణ, పీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ మహిళలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు..



మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 21)ః మణికొండ మున్సిపల్‌లోని భారత్ వికాష పరిషత్ తెలంగాణ ప్రాంత సంపర్క్ వైస్ ప్రసిడెంట్ రఘు సతీష్ కుమార్ ఆద్వర్యంలో మున్సిపల్‌లోని పారిశుద్ధ కార్మికులకు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బి.వి.పి. సంపర్క్ వైస్ ప్రసిడెంట్, జిజియాబాద్ బ్రాంచ్ ప్రసిడెంట్ పెంటారెడ్డి, అడ్వైజర్ ప్రభూజి, సెక్రటరీ బాల భారతి ద్వారా డాక్టర్లు పవన్ (కార్డియో), డాక్టర్ సూర్య, డాక్టర్ మల్లికార్జున్(డెంటల్), డాక్టర్ జాకీర్ (అప్తమాలజిస్ట్), డాక్టర్ సరోజ(జనరల్ మెడిసిన్), డాక్టర్ మహేశ్వరి(గైనెకాలజిస్ట్)ల బృందంతో కార్మికులకు టెస్టులు నిర్వహించి 78వేల రూపాయల ఉచిత మెడిసెన్ అందజేశారు. అనంతరం వారికి ఉచితంగా బోజన ఏర్పాట్లు చేసి తగు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ శ్రీధర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, నాయకులు సిద్దప్ప, బీరప్ప, కృష్ణారెడ్డి, రవికాంత్‌రెడ్డి, రాఘవరెడ్డి, మనీ, వందన, లక్ష్మీ, ఇందిరా, శివగంగ, రామక్రిష్ణారెడ్డి, శ్రీరాములు, గంగాధర్, నరసింగరావుతో పాటు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగ సాధన చేయాలి

★బాలాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

★యోగ కార్యక్రమానికి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి






బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 21):మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాటు చేశారు. మాజీ మేయర్ పారిజాతా రెడ్డి మాట్లాడుతూ... మానసిక ఉల్లాసం కలిగి ఉండాలంటే జూశారీరక శ్రమ అవసరం ఉంటుందని ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో శారీరక శ్రమ అనేది లేకుండా పోయిందని అందుకోసం కనీసం ఒక గంట అరగంట అయినా యోగా చేసినట్లయితే మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగా సాధన చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,నాయకులు గ్రామస్తులు, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి సహకారం అందిస్తాం

– బండారు శైలజాఆగిరెడ్డి, దేవర వెంకట్‌రెడ్డి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 21) ః మండల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అంతారం గ్రామంలో బోరు మోటర్ లేకపోవడంతో నీటి సమస్య ఏర్పడిందని గ్రామస్తులు చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దృష్టికి తీసుకరావడంతో వెంటనే స్పందించి మంచినీటి సమస్య తీర్చేందుకు గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రూ.లక్షతో బోరు మోటర్ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మండలంలో సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. అంతారం గ్రామానికి నీటి సమస్య తీర్చేందుకు బోరు మోటర్ అందజేయడంతో గ్రామస్తులు వారిని సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో యువనాయకులు కావలి వెంకటేష్‌బాబు, మాజీ సర్పంచ్ బీమయ్య, నాయకులు చాకలి సుధాకర్, సత్యనారాయణ, పాషా, తరుణ్, ప్రవీణ్, మాణిక్యం, నాగేష్, మణికంఠ, వీరాంజనేయులు, హరి, అనిల్,రామస్వామి, పంచాయతీ కార్యదర్శులు సిరాజ్ తదితరులు ఉన్నారు.

## శంషాబాద్ శిశుమందిర్‌లో యోగా దినోత్సవం



శంషాబాద్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో చిన్నారి శిశు మందిర్ విద్యార్థులచే అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకున్నారు. చిన్నారులచే పద్మాసన్, వృక్షాసన్, ప్రాణాయామం, తడాసన్ ధ్యానము మొదలగు ఆసనాలను కొత్త శ్రీనివాస్ సమితి ఉపాధ్యక్షులు చేయించారు. యోగ యొక్క ప్రాముఖ్యతను మాజీ కౌన్సిలర్ పిల్లనగ్రో వుల సంజయ్ యాదవ్, రాష్ట్ర టీపీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, తర్లపల్లి మురళీధర్ గుప్తా, పాఠశాల అధ్యక్షులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం సుమారు 100 మంది విద్యార్థులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంతులు చెన్నయ్య, శ్యాం కుమార్ గౌడ్, శ్యాంసుందర్, వరకల బాలరాజు. సౌభాగ్యవతి పాఠశాల ప్రధానాచార్యులు, ఆచార్యులు శశికళ, మాధవి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్లాంట్స్ గివింగ్ డే కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 20): డిపార్ట్ మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎల్ఫ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా కార్యక్రమాన్ని శనివారం మండలంలోని జిల్లాపరిషత్ పులిమామిడి ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో "ప్లాంట్స్ గివింగ్ డే" ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పండ్లను ఇచ్చే మొక్కను తల్లికి, నీడనిచ్చే మొక్కను తండ్రికి విద్యార్థులు అందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ద్వారా తల్లిదండ్రులకు,గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. సీజీఆర్ సంస్థ తగ 15 సంవత్సరాలుగా పర్యావరణ కోసం పాటు పడుతుందని అన్నారు. కార్యక్రమంలో సీజీఆర్ సంస్థ ప్రతినిధి రజినికాంత్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి...

## వికారాబాద్ జిల్లా కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు...



న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వికారాబాద్ జిల్లా కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జ్, డీఎల్ఎస్ఏ సెక్రటరీ వెంకటేశ్వర్లు.

**పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 21)** చట్టాల పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వికారాబాద్ జిల్లా కోర్టు, డిఎల్ఎస్ఎ సెక్రటరీ వెంకటేశ్వర్లు అన్నారు. అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పరిగి పట్టణంలో ఎంపిడిఓ హాలులో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సు కారక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చైల్డ్ లేబర్ చట్టం గురించి మాట్లాడుతూ..పని పిల్లలను చదివించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలు చదువుకోవాలని ఆయన సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్నట్లైతే వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. బాల్యవివాహాల చట్టం గురించి వివరిస్తూ బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలని చట్టం చెబుతుందని అందుకు అనుగుణంగానే నడుచుకోవాలని తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వరకట్న వేధింపులకు గురైన మహిళలకు వరకట్న వేధింపుల చట్టం ఉందని ఆ చట్టం గురించి మహిళలు తెలుసుకోవాలన్నారు. అదే విధంగా సీనియర్ సిటిజన్ యాక్ట్ కూడా ఉందని తల్లిదండ్రుల ఆస్తులను తీసుకుని వదిలేస్తే సీనియర్ సిటిజన్ యాక్ట్ పని చేస్తుందని అలాంటి సమయంలో ఆర్డీవో ద్వారా విచారణ జరిపించి తల్లిదండ్రుల సంక్షేమం చూసుకోవడానికి ఈ చట్టం పనిచేస్తుందన్నారు. ఉపాధిహామీ చట్టం ద్వారా గ్రామాల్లో కార్మికులకు ఉపాధి కల్పించడానికి తీసుకురావడం జరిగిందని ఈ చట్టాలు కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ చట్టం ఉందని ఆ చట్టం గురించి కూడా తెలుసుకోవాలన్నారు . లేబర్ కార్డ్ పొందిన ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, అలాగే కార్మికుడి కూతురు పెళ్లి లకు, డెలివరీలకు ప్రోత్సాహం కింద నగదు లభిస్తుందన్నారు. ఇతర చట్టాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమం ఏర్పాటు చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ ను ఆయన అభినందించారు. అనంతరం లేబర్ కార్డు ద్వారా లేబర్ ట్రైనింగ్ పొందిన కార్మికులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప, లీగల్ ఎయిడ్ కాన్సిల్ అడ్వకెట్లు వెంకటేష్, రాములు, శ్రీనివాస్, అంకిత స్వచ్ఛంద సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ డానియల్, వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, లీగల్ ఎయిడ్ కాన్సిల్ అడ్వకెట్లు వెంకటేష్, రాములు, శ్రీనివాస్, అంకిత సంస్థ ప్రతినిథులు అనంత్, ప్రశాంత్, సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.




# గుట్టల భూమిని సాగులోకి తీసుకువస్తాం : ఎమ్మెల్యే

## ▸▸ రాస్నం గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అసైన్డ్ భూముల రైతులకు మంజూరైన బోర్ డ్రిల్లింగ్‌ను ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి




**యాలాల్ మేజర్ న్యూస్:(జూన్ 21)** మండలంలోని రాస్నం గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అసైన్డ్ భూములు సాగు చేసే 12 యూనిట్ లు లబ్ధిపొందే కుటుంబాలు 35 రైతులకు మంజూరైన బోర్ డ్రిల్లింగ్‌ను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాస్నం గ్రామంలో చేయడం సంతోషకరం రాస్నం గ్రామం పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నాం. గ్రామంలో అసైన్డ్ భూమి 111 ఎకరాలు ఉంది.గ్రామంలో మొత్తం 12 యూనిట్స్, లబ్ధపొందే కుటుంబాలు 35. సాగునీరు అందే భూమి 69.27 ఎకరాలు. బోర్ డ్రిల్లింగ్ ఖర్చు రూ.9,57,238/- విద్యుత్, మోటర్ అదనపు ఖర్చు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి అసెంబ్లీలో చెప్పాం. ఎస్సీలకు అసైన్డ్ భూములు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. వారిని ఆదుకుని ప్రభుత్వం నుండి బోర్లు వేసి, మోటార్, ట్రాన్స్ఫార్మర్ అందిస్తే వారు మంచిగా పంటలు పండిస్తారని చెప్పాం. గుట్టల భూమిని సాగులోకి తీసుకురావాలని ఈ కార్యక్రమం చేస్తున్నాం.గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ వారితో సర్వే చేయించి, బోర్లు వేస్తున్నాం.గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు పంతాలకు పోకుండా, అభివృద్ధి చేసుకోండి. గ్రామంలో ఇళ్లులేని వారు ఎవరున్నారో రేపటి నుండే సర్వే చేసి లిస్ట్ పంపాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించిన ఎమ్మెల్యే. గ్రామంలో పార్టీలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.రైతులకు వర్షాకాల పంటలకు రైతు భరోసా అందిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారులు, మండల అధికారులు, మండల నాయకులు,గ్రామ నాయకులు, ప్రజలు ఉన్నారు..

# పేరి రాజేందర్ రెడ్డి ప్రత్యేక చోరువతో ఉచిత కంటి చికిత్స

## శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆపరేషన్ విజయవంతం

యాలాల్ మేజర్ న్యూస్ :(జూన్ 21) మండల కేంద్రంలో పేరి రాజేందర్ రెడ్డి ప్రత్యేక చోరువతో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యం జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఎల్ఎన్ఆర్ సహకారంతో పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం వివిధ గ్రామాలకు చెందిన 50 మంది కంటి చూపు అందత్వ సమస్యతో ఇబ్బంది పడ్డావారికి రాజేందర్ రెడ్డి హైదరాబాద్ లో ఉన్న శంకర కంటి ఆసుపత్రిలో దగ్గరుండి కంటి ఆపరేషన్స్ ని విజయవంతంగా చేయించి హైదరాబాద్ నుండి తిరిగి వారి గ్రామలకు వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా తదితరులు వారి స్వస్థలాలకు క్షేమంగా చేర్పించిన పేరి రాజేందర్ రెడ్డి వారి టీం సభ్యులు వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా మండల యుత్ కాంగ్రెస్ యువ నాయకులు రఫీక్ మారుతి శేఖర్ అశోక్ హైమద్ ఉమేష్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# ఉచిత శిక్షణకు ధరఖాస్తులు ఆహ్వానం

## ▸▸ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పి. కమలాకర్ రెడ్డి



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 21): తెలంగాణా రాష్ట్ర ఎస్సీ, స్టడీ సర్కిల్, బంజారాహిల్స్ హైదరాబాద్ నందు 2025-26 సంవత్సరానికి నిర్వహించే సివిల్స్, ప్రిలిమ్స్, మెయిన్స్ ఉచిత శిక్షణకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నందు గల ఎస్సీ, ఎస్టి,బీసి, మైనారిటీ అభ్యర్ధులు వెబ్ సైటు http://tsstudy-circle.co.in నందు నేటి నుండి తేది 07.07.2025 లోపు ఆన్ లైన్ యందు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పి. కమలాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులను రాత పరీక్ష ద్వార ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్ధులు/జనరల్ ప్రొఫెషనల్ డిగ్రీ నందు ఉత్తీర్ణులై వారి యొక్క తల్లి తండ్రుల వార్షిక ఆదాయం రూ 3.00 లక్షలకు మించరాదని తెలిపారు. ప్రవేశ పరీక్ష హైదరాబాద్ మరియు ఎంపిక చేయబడిన ఇతర సెంటర్లు నందు తేది 13.07.2025 న ఉంటుందని ఆ పరీక్షలో అభ్యర్ధులకు వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతిలో ఎస్సీ లకు 75% , ఎస్టి లకు 10%, బీ. సి. లకు 15%, ప్రకారంగా ఎంపిక చేస్తారని మొత్తంగా మహిళలకు 33.33% సీట్లు రిజర్వ్ అయి ఉంటాయని తెలిపారు. ఎంపిక అయిన అభ్యర్ధులకు ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారాహిల్స్ హైదరాబాద్ నందు 10 నెలల పాటు ఉచిత రెసిడెన్సియల్ శిక్షణ ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్ సైటు http://tsstudycircle.co.in నందు నోటిఫికేషన్ ను చూడగలరు. ఇతర పూర్తి వివరాలకు ఎస్సీ, స్టడీ సర్కిల్, బంజారాహిల్స్ హైదరాబాద్ ఆఫీస్ 040-23546552, మరియు 8121626423 గల నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్ 21): యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని కొడంగల్ ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ చంద్ర ప్రియ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. ప్రతీ ఒక్కరూ యోగాను దినచర్యగా అలవాటు చేసుకోవాలన్నారు. మనస్సు, శ్వాసపై నియంత్రణ, ఏకాగ్రత, విశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగ అభివృద్ధికి పిఏసిఎస్ నిరంతరం కృషి

## పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య




**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 21):** సహకార సంఘ బలోపేతానికి సంఘ సభ్యులు సహకరించాలని సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య పేర్కొన్నారు. శనివారం సొసైటీ కార్యాలయంలో సభ్యులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సహకార సంఘాల బలోపేతంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు, నాటిన మొక్కలను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఈవో బక్కారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజ్ యాదవ్, సభ్యులు నర్సింలు, కొండయ్య గౌడ్, చాకలి పల్లి భీమయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం

**- చేగూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం - పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు**



నందిగామ, మేజర్ న్యూస్ ( జూన్ 21): యోగా సాధనతో మానసిక, శారీరక ఆరోగ్యం పొందవచ్చని సింగిల్ విండో మాజీ చైర్మన్ విఠల్, బిజెపి మండల అధ్యక్షుడు వడ్ల అరవింద్,యోగ శిక్షకులు డాక్టర్ దయాసాగర్ లు అన్నారు. ఉరుకులు, పరుగుల మానవ జీవితంలో ఒత్తిళ్ళను అధిగమించడానికి ప్రతి ఒక్కరు యోగాను అలవర్చుకోవాలని వారు కోరారు. నందిగామ మండలం చేగూర్ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగా శిక్షకులు డాక్టర్ దయాసాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సింగిల్ విండో చైర్మన్ విఠల్, బిజెపి మండల అధ్యక్షుడు వడ్ల అరవింద్ తో పాటు వివిధ పార్టీల నాయకులు హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి యోగాలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు యోగా సాధన విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మంకాల శ్రీశైలం , అన్నారం రాజు, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, యువకులు, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మనిర్బర్ పథకం ద్వారా చిరు వ్యాపారలకు ఆర్థిక సాయం : బి జె ఎం సి కమిషనర్



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 21)కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మ నిర్భర్ పథకం ద్వారా వీధుల్లో వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారస్తులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు. కమిషనర్ – డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళిక లో భాగంగా శనివారం ఉదయం 10.00 గంటలకు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. గతంలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మ నిర్బర్ నిధి పథకంలో భాగంగా వీది విక్రేయదారులను గుర్తించి వారి యొక్క చిరు వ్యాపారాలు అభివృద్ధి పరుచుకొనే విధంగా ఆర్థిక సహాయం బ్యాంకుల ద్వారా పొందేందుకు కార్యాచరణ చేపట్టామని కమిషనర్ వెల్లడించారు . ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చిరు వ్యాపారులు ఆర్థిక పరిపుష్టి మరియు వారి కుంటుంబ పోషణ మెరుగుపర్చుకోవలని సూచించారు. వారికి కావాల్సిన ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం ద్వార అందించే విదంగా వీది విక్రేయ దారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. మరియు వివిధ తినుబండారాలు పరిశీలించి, ఆరోగ్యమైనటీ ఆర్గానిక్ ఫుడ్ తయారు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ఇ. మంజులత , మేనేజర్ టి. పర్వతాలు , డి ఇ ఇ . యాదయ్య , ఆర్వో. శివకుమార్ , టీఎంసీ . శ్రీలత , వివిధ సెక్షన్ అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసుర్లు, బిల్ కలెక్టర్లు, డి ఈ ఓ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్ పి లు, ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్యూబా కాలనీలో ఒక్క ఇళ్లు కూడా కూల్చనివ్వను

**హైడ్రా బాధితులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూర్తి భరోసా**

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 21):జల్ పల్లి మున్సిపాలిటీ క్యూబా కాలనీలో ఒక్క ఇళ్లు కూడా కూల్చనివ్వనని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అక్కడి ప్రజలకు పూర్తి భరోసాని కల్పించారు. ఈ మేరకు శనివారం జల్ పల్లి మున్సిపాలిటీ, క్యూబా కాలనీ ప్రజలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని అధికారుల తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. క్యూబా కాలనీలో ఏళ్ల తరబడి ఇండ్లు కట్టుకొని నివసిస్తున్న ప్రజలను ఇది ఎఫ్ టిఎల్ పరిధిలోకి వస్తుందని హైడ్రా, రెవెన్యూ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇండ్లకు మార్కింగ్ లు వేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు జరగరాని సంఘటన చోటు చేసుకుంటే ఎవరు బాధ్యత వహిస్తారని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులపై మండిపడ్డారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని ఆమె ఆరోపించారు. అధికారుల పొరపాటు కారణంగానే నిర్దోషులైన ప్రజలు నష్టపోతున్నారని, ఇది పూర్తిగా అన్యాయమని అన్నారు. క్యూబా కాలనీ ప్రజల ఇండ్లను కూల్చేస్తామని ఇక్కడి ప్రజలను బాధ పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. క్యూబా కాలనీ ప్రజలకు నేనెప్పుడు అండగా ఉంటానని, ఇక్కడి ప్రజల పట్ల నిర్లక్ష్యం వహించని హామీ ఇచ్చారు. ఈ సమస్యపై ఖచ్చితంగా కోర్టుకు వెళ్తామని, ప్రజల పక్షాన నిలబడి, ఎంతకైనా పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఒక్క ఇల్లు కూల్చే ప్రయత్నం చేసిన ఊరుకునే ప్రసక్తే లేదని. ఇక్కడి ప్రజలకు ఎలాంటి కష్టమైనా తనకు ఫోన్ చేసిన మెసేజ్ చేసిన మీకు అండగా ఉంటానని క్యూబా కాలనీ ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో షర్ఫుద్దీన్ హమేద్, సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, పల్లపు శంకర్, సయ్యద్ బదర్, సయ్యద్ హుస్సేని, షేక్ మొహమ్మద్, అజీమ్ ఖాన్, ఫైసల్ ఖాన్, సలీం, ఆరిఫ్ అలీ, అలీ మన్సూరి, మగ్దూం పటేల్, మేరాజ్ ఖాన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, క్యూబా కాలనీ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యాలయాల్లో నిర్లక్ష్య దోరణిపై స్పందించాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్




షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 21): ప్రభుత్వ విద్యాలయాల్లో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని, ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై అధికారులు స్పందించి చర్యతీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశాడు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించినట్లు ప్రకటనలో శ్రీకాంత్ తెలిపారు. ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల దోపిడీ కొనసాగుతుండగా ఫరూఖ్‌నగర్ మండలం నేరెళ్లచెరువు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే మూత్రశాలలు కడిగించే వీడియో హల్‌చల్ చేసిందన్నారు. అదేవిదంగా కేశంపేట మండల కేజిబివిలో ఒకేరోజు ఏడు మంది ఉపాధ్యాయులు ఫంక్షన్‌పేర విదులకు ఎగనామం పెట్టడం అనే అంశాలు బయటకు రావడం శోచనీయమన్నారు. ప్రైవేటు విద్యను కొనలేని పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యాలయాలను ఎంచుకుంటే అక్కడ విదులు నిర్వహించే ఉపాధ్యాయుల తీరు కారణంగా విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదని తెలిపారు. ఎవరికి వారు ఉపాధ్యాయులు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుంటే ప్రభుత్వ విద్యాలయాల పట్ల ప్రజలకు నమ్మకం పోయే అవకాశం ఉందన్నారు. నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొనసాగితే గాని ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఉంటాయని పేర్కోన్నారు. కేశంపేట మండలంలోని కేజిబివి, నేరెళ్ల చెరువు పాఠశాల సంఘటనలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివశంకర్, తరుణ్. వినయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు- చౌదరి గూడెంలో ఘనంగా జయశంకర్ వర్ధంతి



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:21): మండల కేంద్రము లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ వర్ధంతి ఘనంగా జరిపారు. మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్ ఆధ్వర్యములో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొ న్నారని ఆయన అన్నారు. ఆయన చేసిన త్యాగాలు చేసిన మహనీయుడు అని ఆయన అన్నారు. మాజీ జ్పెటీసీ బంగారు రాములు. మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిధిగడ్డ బాబు రావు. మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్. మండల పార్టీ ఉపాధ్యక్షుడు బంగారు రామచంద్రయ్య. కొండి యాదయ్య. మండల యూత్ అధ్యక్షుడు ధీమా గణేశ్. మాజీ ఎం పి టి సి మనయ్య. మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు. మాజీ కొప్షన్ మెంబర్ కోనేరు నర్సింగ్ రావు. వార్కల శివరాజ్. వడ్ల శ్రీనివాస్ చారి. ఎస్టీ సెల్ అధ్యక్షుడు మోతీలాల్ నాయక్. గణపురం నర్సింలు. జంగిర్. రాంచరణ్. కన్నమహేశ్. నర్సింలు. గొల్ల శ్రీను యాదవ్. మల్లేశ్. ఎం డీ. జానీ. సత్యం ముదిరాజ్. రవిర్యాలా బ్యాగారి బిమయ్యా. నీల నర్సింహులు. మాజీ ఎం పి టి సి పులీమధి గోపాల్. పెద్ద రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంకరపల్లిలో ఘనంగా యోగా డే

**యోగా వలన ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత**





శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 21) యోగా వలన మనిషికి ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. శనివారం రోజున యోగ డే సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు శంకర్పల్లిలోని మనీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో బిజెపి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజు యోగ చేయాలని, యోగా చేయడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, నాయకులు నరసింహ, పరమేశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వాసుదేవ్, దయాకర్ రెడ్డి, లీలావతి బయన్న, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, సురేష్,శ్రీకాంత్ రెడ్డి, వైభవ్, వీరేందర్, లోకేష్, నాయకులు మరియు స్థానిక వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్21): మాన్సాన్ పల్లి చౌరస్తాలో ఒక నిరుపేద కుటుంబం రాజు కూతురుకు వెన్నుపూస సమస్య ఉండడంతో ప్రైవేయిట్ ఆసుపత్రికి వెళ్ళగా బిడ్డకు ఆపరేషన్ చేయాలని చెప్పిగా ఆ కుటుంబాన్ని మాజీ సర్పంచ్ మంత్రి సంధ్యరాజేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సబితా రెడ్డి దగ్గరికి తీసుకెళ్ళారు. ఆసుపత్రికి ఖర్చు కోరకు శనివారం సబితాఇంద్రారెడ్డి మాన్సాన్ పల్లి చౌరస్తాలో లబ్ధిదారులకు ఎల్ఓసిని అందజేశారు.

# పట్టపగలు రెచ్చిపోతున్న అక్రమ ఇసుక వ్యాపారస్తులు

▸▸ మూడు పువ్వులు ఆరుకాయలుగా జోరుగా సాగుతున్న ఇసుక దందా ▸▸ అటువైపు కన్నెత్తి చూడని రెవెన్యూ అధికారులు


అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు

**దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 21):** పట్టపగలు అక్రమ ఇసుక బకాసురులు బరి తెగిస్తున్నారు. పట్టపగలు ఇసుక బకాసురలు రోజుకి 10 నుంచి 15 ట్రాక్టర్ల అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. అక్రమ ఇసుకను డంపు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. దోమ మండల రెవెన్యూ ఆఫీసుకు కూత వేటు దూరంలో ఉదన్ రావు పల్లి గ్రామానికి అనుసంధానమైన వాగులో నుంచి పెద్ద ఎత్తున ఇసుకను డంపులుగా ఏర్పటు చేసుకొని ఒక్కొక్క ట్రాక్టర్ కు 4000 నుంచి 5000 వరకు వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలకు ధారి తీస్తుంది. అక్రమ ఇసుకను అరికట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం వెనక అంతర్యమేమిా అని జోరుగా చర్చ జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న ఇసుక దందా లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. దోమ మండల తహసిల్దార్ **వివరణ కోరగా :** మేము ఎవరికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని దోమ మండల తహసిల్దార్ గోవిందమ్మ తెలిపారు.

# జర్నలిజం విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలి...

▸▸ సమన్వయంతో ముందుకు సాగుదాం ▸▸ టీయూడబ్ల్యూజే - ఐజేయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజు గౌడ్

**మేడిపల్లి మేజర్ న్యూస్ 21 జూన్ :** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జర్నలిజం విలువలను పెంపొందించేందుకు జర్నలిస్టులు సమన్వయంతో ముందుకు సాగాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమిది బాల్ రాజు గౌడ్ అన్నారు. శనివారం నాడు మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికల సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డీ.వెంకట్రాం రెడ్డి తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సమాజిక మాధ్యమాలు విపరీతంగా పెరిగిన దృష్ట్యా జర్నలిస్టులుగా మన కర్తవ్యాలను నిస్సందేహంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళేలా మన పాత్ర ఉండాలని అన్నాడు. సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా ముందుకు సాగాలని తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి మాట్లాడుతూ నేడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జర్నలిస్టులుగా మన వృత్తి నైపుణ్యాలను పెంపొం




దించుకునేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఈ ఎన్నికలకు సమన్వయ కర్తలుగా వీఎస్ఎన్ రెడ్డి, కల్వాకుర్తి ఎల్లయ్యలు వ్యవహరించగా . నూతన కమిటీ అధ్యక్షుడిగా చిర్ర శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వడ్డెమాను సుందర్, కోశాధికారిగా మరాటి మల్లేష్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కోశాధికారి ఎన్.రాములు యాదవ్, మేడిపల్లి మండల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ సర్వసాధారణం

▸▸ ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
▸▸ ప్రధానోపాధ్యాయుడు మొగులయ్య సేవలు మర్చిపోలేనివి
▸▸ హాజీపూర్ మాజీ సర్పంచ్ ఒంగోని బాయి శ్రీనివాస్
▸▸ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానోత్సవం

**యాలాల మేజర్ న్యూస్ :(జూన్ 21)** ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగులకు పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని హాజీపూర్ మాజీ సర్పంచ్ ఒంగోని బాయి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం అగ్గనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు మొగులయ్య పదవీ విరమణ అభినందన సభలో హాజరై శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... తాండూరు ఎస్వీఆర్ గార్డెన్స్ లో అగ్గనూర్ ప్రధానోపాధ్యాయుడు మొగులయ్య పదవి విరమణ మహోత్సవం గత 35 సంవత్సరాలుగా తన ఉద్యోగ జీవితాన్ని విద్యా సేవకే అంకితంగా మార్చుకొని నిరంతరం నూతన తరం కోసం విద్యాబోధనలో ప్రతిభ కనబరిచిన అగ్గనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడు మొగులయ్యను హాజీపూర్ మాజీ సర్పంచ్ ఒంగోనిబాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉద్యోగ పదవి విరమణ మహోత్సవంలో ఘనంగా సన్మానిం చారు,



ఈ కార్యక్రమానికి వివిధ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు,బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు,

# ఉపాధ్యాయ వృత్తి జీవితంలో... పదవీ విరమణ వారి సేవలకు గుర్తింపు....

▸▸ ఘనంగా ఉపాధ్యాయ పదవీ విరమణ మహోత్సవం
▸▸ ముఖ్యఅతిథిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి
▸▸ యాలల్ పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**యాలల్ మేజర్ న్యూస్:(జూన్ 21)** మండలంలోని అగ్గనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడు మొగులయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం కొడంగల్ రోడ్డు తాండూరు ఎస్వీఆర్ గార్డెన్‌లో ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మొగులయ్య మాట్లాడుతూ.... ఉపాధ్యాయ వృత్తి ప్రస్థానంలో ఎందరెందరో విద్యార్థులను జాతి గర్వించే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దిన మొగులయ్య విధి నిర్వహణను మించిన దేశసేవ లేదని తపించి సమయపాలన, అంకితభావంతో విధులు నిర్వహించి ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలిచారన్నారు.పీఆర్టీయు సంఘంలో అనేక పదవులు అనుభవించి,ఎనలేని సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు పిఆర్టియు రాష్ట్ర నాయకులు యాలల్ పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు సి కృష్ణరెడ్డి,కార్యదర్శి సిహెచ్ రాములు వివిధ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముది రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## యోగా ఆరోగ్యానికి మానసిక వికాసానికి ఆధారం





**దోమ,మేజర్‌న్యూస్ (జూన్ 21):** దోమ మండలంకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దోమ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ యోగ ఆరోగ్యానికి ఆధారస్తంభం లాంటిదనీ యోగ చేయడం వల్ల మానసిక ప్రశాంతత మానసికవికాసం లభిస్తుంది తద్వారా ఆరోగ్యంపై దృష్టి పెరిగి జీవితం నైపుణ్యాలు పెంపొందింపబడతాయి అందుకే యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని తెలిపారు. 2014లో మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగాను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా నిర్వహించాలని పిలుపునిచ్చారని అప్పటినుంచి ప్రపంచమంతా యోగ డేను నిర్వహిస్తున్నాయ ని తెలిపారు. ప్రాణమాయ ఆసనాలు సూర్య నమస్కారాలు విద్యార్థులచే పిఇటి సత్తయ్య చేయించారు.యోగ ప్రాముఖ్యతను శ్వాసపై ధ్యాస ఉంచి జ్ఞానంతో పరమానందం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు ఆశ వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం.



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 21): అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక ప్రాథమిక పాఠశాల దోమ మండల పరిధిలో ని మెట్టుగడ్డ తండా లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ప్రాధాన్యత ను విద్యార్థులకు వివరించి వారితో యోగాసనాలు చేయించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయుడు రాకేష్, అంగన్వాడీ టీచర్ సునీత విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో ఉపశమనం

▸▸ మాజీ సర్పంచ్‌ల సంగం అధ్యక్షుల రాజిరెడ్డి

**దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 21):** యోగ ద్వారా మానసిక ప్రశాంతత శారీరక ప్రయోజనాలు కలుగుతాయి అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు యోగా డే సందర్బంగా పలు ఆసనాలు చేశారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా యోగ డే వేడుకలు



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 21):** కుల్కచర్ల మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, యువజన సంఘాల ఆధ్వర్యంలో యోగ డే సందర్భంగా యోగా ఆసనాలు వేస్తూ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... యోగ ద్వారా మానసిక ప్రశాంతతో పాటు శారీరకంగా దారుడంగా ఉండటానికి ఉపయోగపడుతుందన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ▸▸ ముఖ్యమంత్రి సహాయంతో మరింత అభివృద్ధి చేస్తాం
## ▸▸ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

బంట్వారం మేజర్ న్యూస్ (జూన్ 21): పేద ప్రజల సొంతింటి కల నెరవరిస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బంటారం మండలంలో సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే బంటారం మండలంలో సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .మండలంలో 21 మంది కి కళ్యాణ లక్ష్మి. షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది సుమారు ఇరవై ఒక్క లక్షల. రెండువేయిల. 436 రూపాయలు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ ఇది నిరంత నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర బడ్జెట్లో. ఇబ్బందుల్లో ఉన్న ఇది ఆగే ప్రక్రియ కాదని అన్నారు. అర్హులైన వారందరికీఎలక్షన్ హామీలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు సొంతింటి కల నెరవేరుస్తామని. ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందరికీ. నాకు ఓటు వేసిన వెయ్యని వారికి పార్టీల అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.అలాగే ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్నా కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని అన్నారు. ఎవ్వరు అ ధైర్య పడొద్దని విడతలవారీగా సంక్షేమ ఫలాలు అందిస్తాము గత టిఆర్ఎస్ ప్రభుత్వము రాష్ట్రంలో 8 లక్షల. 20,000 కోట్లు అప్పు చేసిందని. రాష్ట్ర ఆదాయంలో సగభాగం అప్పు మిత్తి కట్టడానికే సరిపోతుందని. మిగతా సగం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సరిపోతుందని ఆయన సమావేశంలో కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో రాములు . మండల వ్యవసాయ అధికారి శ్రావ్య యాదవ్. ఎంపీ ఓ నాగరాజు. డిప్యూటీ ఎమ్మార్వో మహేష్ కుమార్. ఆర్ఐ రాంగోపాల్. వారి సిబ్బంది అలాగే. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచారం వెంకటేశం.. మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి. మాజీ ఎంపీపీ. షాదీపురం ప్రభాకర్. మాజీ జెడ్పిటిసిలు. మాజీ ఎంపీటీసీలు. మాజీ సర్పంచులు.సీనియర్ నాయకులు. మొగులయ్య. రొంపల్లి మాజీ సర్పంచ్ రాధాకృష్ణ గౌడ్. మాజీ సర్పంచ్ సంధ్యారాణి భర్త కోట సంగమేశ్వర్. ఆర్జి శ్రీనివాస్. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు. తలారి వెంకటయ్య. వివిధ గ్రామాల సర్పంచులు ప్రజలు నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి


జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సంఘ నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 21):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు కుల్కచర్ల మండల విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం మండల అధ్యక్షుడు చిన్నయ్య చారి, రాష్ట్ర ఐక్య సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ప్రొఫెసర్ జయశంకర్ సార్ సిద్ధాంత కర్తగా తెలంగాణ ప్రజల గుండెల్లో వేసిన ముద్ర చెరగనిదని, ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సూచనలు సలహాలు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు విశ్వేంద్రాచారి, వినోద్ చారి, రాఘవేంద్ర చారి, రాజు చారి, రవికుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సెషన్ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ మను చౌదరి

## లయోలా కాలేజీలో న్యాయమూర్తులతో కలెక్టర్ సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 21):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరి శనివారం న్యాయవ్యవస్థ ప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు.అల్వాల్‌లోని లయోలా కాలేజీలో జిల్లా కోర్టు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి ఎస్.ఎన్. శ్రీదేవిని కలెక్టర్ మను చౌదరి మర్యాదపూర్వక ంగా కలసి అభినందనలు తెలిపారు. అనంతరం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి బి. తిరుపతి, మూడవ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎం. వెంకటేశ్వరరావులను కూడా కలిసిన కలెక్టర్, న్యాయవ్యవస్థతో సమన్వయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు.

# రైతు భరోసా ప్రతి రైతుకు అందించాలి

## మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి


రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం మండంలోని ప్రతి భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మండంలోని డబ్బిల్ గూడ గ్రామ పంట పొలాలను పరిశీలించి రైతులతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రాం రెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రంగారెడ్డి,మేడ్చల్,సంగారెడ్డి జిల్లాలలోని 19 మండలాలలో రైతు భరోసా బంధు ఆపేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలో కూడా నిజమైన రైతులు ఉంటారు వ్యవసాయం చేసుకుంటాని గుర్తించిన నిజమైన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో భూములను అమ్ముకోకుండా ఉన్న చాలామంది పేద రైతులు కూడా ఉన్నారని, కూరగాయలు, పువ్వులు, పండ్లు, పండించుకుంటా న్న వాళ్లకు కూడా రైతు బంధు భరోసా ఇచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్‌యేనని తెలిపారు. రైతు పక్షంమని చెప్పుకునే రేవంత్ రెడ్డి రాగానే ఏదో రకంగా ఇచ్చిన హామీలను తప్పించుకోవాలని రైతు భరోసాను ఎకరాకు 15 వేలు ఇస్తానని చెప్పి మాట తప్పి 12 వేలు మాత్రమే వేస్తున్నాని అన్నారు. 12 వేలైనా వేస్తాడనుకుంటే 3 జిల్లాలలోని 19 మండలాల పొలాలకు రైతు బంధు భరోసా వెయ్యము అని చెప్తున్నారు. రైతు బంధు భరోసా ఇచ్చినా ఇవ్వకున్నా పంటలు పండిస్తూనే ఉన్నారని, వీళ్ళందరూ రైతులు కారా ముఖ్యమంత్రియని వ్యవసాయం చేసుకుంటలేరా ఒక్కసారి చూడండియని,రైతు బంధు భరోసా అపొద్దని మహేశ్వరంతో పాటు 19 మండలలో కూడా రైతులు ఉన్నారని చూపించడానికి రైతుల దగ్గరకు వెళ్ళడం జరిగిందని పెర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిని కలిశామని, మంత్రి సాయంత్రం వరకు క్లారిటీ ఇస్తామని చెప్పి,ఈ రోజు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అన్నారు. రైతు బంధు భరోసా పై ఆమోదం తెలిపి రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన రైతులకు రైతు బంధు భరోసా వెయ్యాలని లేని యెడల రైతుల పక్షాన పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అంబయ్య యాదవ్, పాండు యాదవ్, రామ్‌రెడ్డి, వెంక టేశ్వర్‌రెడ్డి, మంత్రి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూల్‌లో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు....

**మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 21):** ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా శుక్రవారం మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిని ప్రముఖులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని యోగా చేసి పలువురు మాట్లాడుతూ యోగా మన శరీరానికి, మనస్సుకు సమతుల్యతను తీసుకువస్తుందని, ప్రతి రోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కె.రామ క్రిష్ణా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, నార్సింగ్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బుద్దొలు శ్రీరాములు, మాజీ ఎంపిటీసి రాఘవరెడ్డి, నాయకులు సిద్దప్ప, బీరప్ప, రవికాంత్‌రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటి




డైరెక్టర్ ఏర్పుల కుమార్, లక్ష్మీశ్రీ, శ్రవణ్‌కుమార్, శివకుమార్, గంగాధర్, శివగంగా, ఆనంద్, మధు క్రిష్ణా, యోగ గురువు ప్రదీప్‌కుమార్, విఆర్‌ఫర్‌యు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, టివి, సిని నటులు మధు, జబర్ధస్త్ నటులు ఫణి తదిత రులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



**శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 21) :** శంషాబాద్ బీ. ఆ ర్.ఎస్. పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయములో బీ.ఆర్.ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావ్ ఆద్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సంధార్భంగా వర్ధంతి కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు చిన్నగండు రాజేందర్, సాలివేంద్రి వెంకట్ రెడ్డి, హన్మంత్ ముదిరాజ్, గుంటి చరణ్, రాచమల్ల రమేష్, హీరేకర్ రవి తధితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో "డిస్ట్రిక్ట్ డ్యూటీ మీట్" విజయవంతం...

## ఎస్పీ కె. నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జూన్ 21):** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం "డిస్ట్రిక్ట్ డ్యూటీ మీట్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి మార్గదర్శనం చేశారు. ఈ మీట్‌లో వివిధ విభాగాలలో పోలీస్ సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడానికి మరియు వారి ప్రతిభను ప్రదర్శించడానికి పలు పోటీలను ఏర్పాటు చేశారు.జిల్లా ఎస్పీ 1) పరిశోధనకు శాస్త్రీయ సహాయాలు, 2)విధ్వంస నిరోధక తనిఖీ, 3)డాగ్ స్క్వాడ్ పోటీ, 4)కంప్యూటర్ అవగాహన, 5) ఫోటోగ్రఫీ మరియు 6)వీడియోగ్రఫీ పోటీలు పర్యవేక్షించడం జరిగింది. ఈ పోటీలలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అత్యంత ఉత్సాహంగా, చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.అనంతరం ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... డిస్ట్రిక్ట్ డ్యూటీ మీట్ అనేది పోలీస్ శాఖలో సిబ్బందికి కేవలం ఒక పరీక్ష కాదు, ఇది వారి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి, కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడానికి, మరియు అత్యుత్తమ సేవలందించి ప్రజల విశ్వాసాన్ని చూరగొనడానికి ఒక సమగ్ర వేదిక అని తెలిపారు.ఇది పోలీస్ వ్యవస్థ యొక్క సామర్థ్యాన్ని పెంచి, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత పటిష్టంగా పనిచేయడానికి దోహదపడుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న వారందరినీ అభినందించారు. భవిష్యత్తులో జరిగే అన్ని స్థాయి పరీక్షలలో కూడా అదే స్ఫూర్తితో పాల్గొని, తమ అద్భుతమైన ప్రతిభతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ డిస్ట్రిక్ట్ డ్యూటీ మీట్‌లో యూనిట్ స్థాయిలో ఎంపికైన విజేతలు తదుపరి జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ జోనల్ స్థాయి పోటీలు జులై నెలలో సంగారెడ్డిలో నిర్వహించబడతాయి. జోనల్ స్థాయిలో అర్హత సాధించిన వారిని రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌కు ఎంపిక చేస్తారు. ఈ తెలంగాణ రాష్ట్ర 2వ డ్యూటీ మీట్ వరంగల్‌లో జరుగుతుందని తెలిపారు. చివరగా, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు మహారాష్ట్రలో నిర్వహించబడే 69వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ 2025-2026లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసి ఆర్‌బిడి.ఎస్.పి జానయ్య, ఏఆర్ డి.ఎస్.పి వీరేష్, సిఐలులు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జాతి, మత, కుల భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను అభ్యసించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

## జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జూన్ 21):** జాతి, మత, కుల భేదాలు లేకుండా ప్రతి ఒక్కరు యోగాను అభ్యసించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ.... అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం కాదు, అది మనస్సు మరియు శరీరాన్ని కలిపే ఒక శక్తివంతమైన సాధనం అని తెలిపారు. నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళనలను తగ్గించి, మానసిక ప్రశాంతతను అందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందన్నారు.పోలీస్ శాఖలో పనిచేసే మనందరికీ శారీరక, మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. నిరంతరం విధుల ఒత్తిడితో సతమతమయ్యే మనం, యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా మరింత ఉత్సాహంగా, సమర్థవంతంగా పనిచేయగలం అని ఆయన తెలిపారు. యోగా మన ఏకాగ్రతను పెంచుతుంది, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది, తద్వారా మెరుగైన శాంతిభద్రతల నిర్వహణకు దోహదపడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగాకు పెరుగుతున్న ఆదరణ దాని సార్వత్రిక ప్రయోజనాలకు నిదర్శనం అన్నారు. జాతి, మత, కుల భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను అభ్యసిం చి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన కోరారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, మనమందరం యోగాను మన దైనందిన జీవితంలో భాగం చేసుకుందాం, తద్వారా ఆరోగ్యకరమైన, ఆనందకర మైన సమాజాన్ని నిర్మిద్దాం అని సూచించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి వీరేశ్, దారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘు రాములు, మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్,ఆర్ఐలు డేవిడ్ విజయ్, అంజాత్ పాషా, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొని యోగాసనాలను అభ్యసించారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్**

**యాలల్ మేజర్ న్యూస్:(జూన్ 21)** మండలం కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు,సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ ఉత్సాహంగా యోగాసనాలు వేసిన ప్రజలు,యువత అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం యోగా వేడుకలు నిర్వహించారు,ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆయనతో ప్రముఖ యోగా గురువు లక్ష్మణ్, యాలాల జడ్పిహెచ్ఎస్ ప్రధానాచార్యులు సిద్ధిరామేశ్వర్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు యోగా యొక్క విశిష్టతను,దైనందిన జీవితంలో దాని ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. మానసిక, శారీరక ఆరోగ్యంపై యోగా చూపే సానుకూల ప్రభావాన్ని వారు నొక్కిచెప్పారు. అనంతరం వారు కూడా యోగాసనాలు వేసి అందరిలో స్ఫూర్తి నింపారు,ఈ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.





# నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్



లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందిస్తున్న కాంగ్రెస్ నేతలు.

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 21):**
నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గులు వేసి ప్రారంభించి ప్రొసీడింగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే విధంగా కృషి చేస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేసి పేద ప్రజల పక్షాన నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చర్ల నర్సింలు, గుండుమల్ల వెంకటయ్య, కర్రే నర్సింలు, మహేశ్వరం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో ఆరోగ్య చైతన్యానికి యోగా సంకేతం

## మాజీ చైర్మన్ చంద్రారెడ్డి నేతృత్వంలో ఘనంగా యోగా దినోత్సవం - ప్రజలతో కలసి ఆసనాలు చేసిన నాయకులు



**కీసర, మేజర్ న్యూస్ (జూన్,21):**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగారం మున్సిపాలిటీ పరిధిలో శనివారం ఉదయం స్టార్ ఫంక్షన్ హాల్‌లో వందలాది మందితో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో, యోగా గురువు సాయి మార్గదర్శకత్వంలో చేపట్టారు.స్థానిక మహిళలు, యువత, వయోవృద్ధులు ఉత్సాహంగా పాల్గొని ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ "ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలను అనుసరిస్తూ, ఆరోగ్యమే మహాభాగ్యం అన్న భావనను ప్రజల్లో నాటేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం. యోగా వల్ల శారీరకంగా, మానసికంగా ఎదగడం సాధ్యమవుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్, నరేష్, రవీందర్ రెడ్డి, కృష్ణవేణి, భువనేశ్వరి, దయాకర్ రావు, కౌకుట్ల శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకటరమణ, బీజేపీ నాయకులు, మహిళలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి ఆపదలో ఉన్నవారికి కొండంత అండ

## మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట, మేజర్ న్యూస్(జూన్21):**
ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి కొండంత అండ అని మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మూడు చింతలపల్లి పురపాలక సంఘం కేశవరం గ్రామానికి చెందిన ఎ. మాధవి కి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన రూ 60 వేల చెక్కును ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో బాధితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ గుప్త, కొవ్వూరి విశ్వేశ్ గుప్త, తప్పెట్ల రాములు గౌడ్, తప్పెట్ల శ్రీరాములు గౌడ్, రాజు యాదవ్, కిసరి భాను చందర్, ఏలూరి కొమరయ్య, నాగరాజు, రామస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ వల్ల ఆరోగ్యం శక్తి మెరుగుపడుతుంది

▶▶ బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్ గౌడ్

▶▶ యోగ దినోత్సవంలో పాల్గొన్న వీరేందర్‌గౌడ్





మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 21): యోగ సాధన వల్ల శారీరక ,మానసిక ఆరోగ్యంలో పాటు మేధశక్తి మెరుగుపడుతుందని బీజే పీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్,బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్ గౌడ్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రం శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు టి యాధిష్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ యోగ సాధనతో వ్యక్తిలో మార్పు సంభవిస్తుందని ,ఆరోగ్యపూరిత జీవనానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.యోగ గురువు ఆధ్వర్యంలో వివిధ ఆసనాలు,శ్వాస పద్ధతులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో బస్వ పాపయ్యగౌడ్, కడారి జంగయ్య యాదవ్, అనంతయ్యగౌడ్,మిద్దె సుదర్శన్ రెడ్డి, అయిళ్ల యాదయ్యగౌడ్, పోతర్ల సుదర్శన్ యాదవ్, కుండే వెంకటేష్, దేశ్యనాయక్,కుమార్, కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మునగాపాటి నవీన్, విద్యార్థులు వట్టిపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట్ మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించిన ప్రముఖులు







గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 21)గండిపేట్ మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సినీ రాజకీయ ప్రముఖులు యోగాసనాలు వేసి యోగ విశిష్టతను తెలియజేశారు. దీంతోపాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చిన్నారులకు యోగాసనాలు వేయించారు. గంధం గూడలో జబర్దస్త్ యాక్టర్ బుల్లెట్ భాస్కర్ సంఘమిత్ర పాఠశాల లో యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని బిజెపి అధ్యక్షుడు మొండె నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో కోకాపేట్ కమ్యూనిటీ హాల్లో యోగాసనాలు వేయించారు. ఖానాపూర్ గ్రామంలో మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి యోగాసనాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా ఆసనాలు ప్రతినిత్యం వేయాలని దీనివలన మానసిక ఒత్తిడి తగ్గుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ కుమార్, సంఘమిత్ర పాఠశాల కరస్పెండెంట్ సుబ్బారెడ్డి, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వాల్మీకి ఫౌండేషన్ సేవలు అభినందనీయం : ఎంఈఓ అక్బర్




శంకరపల్లి మేజర్ న్యూస్ (జూన్ 21) పేద విద్యార్థులకు వాల్మీకి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని శంకర్పల్లి ఎంఈఓ అక్బర్ అన్నారు. శనివారం రోజున శంకర్పల్లిలోని డిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో వాల్మీకి ఫౌండేషన్ వారు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రతి ఒక్కరు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు. వాల్మీకి ఫౌండేషన్ వారు శంకర్పల్లి లోని 10 పాఠశాలల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 10 సైకిల్లు, నోటు పుస్తకాలు, సానిటరీ ప్యాడ్లు అందజేశారు. వాల్మీకి ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సూర్య గణేష్ వాల్మీకి అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని తమ గమ్యస్థానాలను చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మోహన్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. వాల్మీకి ఫౌండేషన్ కార్యక్రమానికి విద్యాధికారుల అనుమతి ఉందా శనివారం రోజున డిఎంఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన వాల్మీకి ఫౌండేషన్ వారు నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారుల అనుమతి ఉందా లేదా..?. ఉదయం యోగ డే సందర్భంగా పిల్లలకు యోగ కార్యక్రమం నిర్వహించారా ...?. సుమారు శంకర్ పల్లి మండలంలోని పది ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 1200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇందులో కేవలం వాల్మీకి ఫౌండేషన్ వారు 10 సైకిల్లు ఇవ్వడం ఏంటని పలువురు గుసగుసలాడారు. ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరిగిన ఎవరు బాధ్యత తీసుకుంటారని పలువురు ప్రశ్నిస్తున్నారు. వాల్మీకి ఫౌండేషన్ మంచి ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న, 1200 మంది విద్యార్థులను పిలిచి అందులో 25% కూడా ఫౌండేషన్ ద్వారా వచ్చే వాటిని విద్యార్థులకు అందడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినప్పుడు ఉన్నతాధికారుల అనుమతులు తీసుకోవాలని, వచ్చిన ప్రతి విద్యార్థికి ఫౌండేషన్ ద్వారా సేవలు అందాలని పలువురు కోరుతున్నారు.

## కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

### అధికారులను కోరిన షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 21):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా నడుస్తున్న కాలుష్యం వేదజల్లే పరిశ్రమలపై అధికారులు చర్యలు తీసుకోవాలని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ విజ్ఞప్తి చేశారు. జల్ పల్లిలో కొన్ని చట్ట విరుద్ధంగా పొగ కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలు ఏర్పడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని, వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని, షర్ఫుద్దీన్ హమేద్ శుక్రవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టిఎస్ పిసిబి), సిడిఎంఏ డైరెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జల్ పల్లిలో కాలుష్యం వెదజల్లే పరిశ్రమల వల్ల స్థానిక ప్రజల ఆరోగ్యం, పర్యావరణం తీవ్రంగా దెబ్బతినడమే కాకుండా, ప్రాంతంలో గాలి, నీటి కాలుష్యం పెరిగి జీవవైవిధ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ అక్రమ పరిశ్రమలు నిబంధనలను ఉల్లంఘిస్తూ, స్థానిక సమాజానికి హాని కలిగిస్తున్నాయని షర్ఫుద్దీన్ హామేద్ ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. జల్ పల్లి ప్రాంతలో అక్రమంగా నడుస్తున్న కాలుష్య పరిశ్రమలను నియంత్రించడంలో మున్సిపాలిటీ అధికారులు విఫలమయ్యారని, టిఎస్ పిసిబి, సిడిఎంఏ అధికారులు తక్షణం స్పందించి, ఈ పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాలుష్యం వెదజల్లే పరిశ్రమల నుంచి ప్రజలకు విముక్తి కలిగే వరకు మా పోరాటం ఆగదని షర్ఫుద్దీన్ హమేద్ తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 21): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక " ఒక మార్పు అభివృద్ధికి మలుపు" కార్యక్రమం లో భాగంగా 20వ రోజు తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలోని విలీన గ్రామపంచాయతీ హర్శగూడ యందు తడిచెత్త, పొడిచెత్త వేరు చేయుట సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన, తడిచెత్త, పొడిచెత్త వేరు వేరు వేరు చేసి పురపాలక సంఘ వాహనాలకు అందజేయాలని కమీషనర్ వాణి తెలిపారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ హర్షగూడలో ప్రత్యేక పారిశుధ్యం నిర్వహించనైనది.డ్రాన్స్ నాలాలు క్లినింగ్ చేయించారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని తుక్కుగూడ పురపాలక సంఘంలోని తుక్కుగూడ జడ్పిహెచ్ఎస్ స్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పురపాలక సంఘం సిబ్బందితో యోగ కార్యక్రమం నిర్వహించనైనది, ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లేష్ ,సీనియర్ అసిస్టెంట్ స్ఫూర్తి, శ్రీహరి , హర్శగూడ వార్డు ఆఫీసర్ మనీషా రెడ్డి, వార్డు అధికారులు , మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు , బిల్ కలెక్టర్స్ , సానిటేషన్ జవాన్స్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెంలో పేకాట రాయుళ్ళా అరెస్టు

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:21): మండల పరిధిలోని ఎం డీ. దస్తగిరి ఫాంహౌస్ లో శనివారం నాడు పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ. విజయ్ తెలిపారు. మా పోలీస్ సిబ్బంది కి అందిన సమాచారం మేరకు అక్కడకు వెళ్లి పేకాట ఆడుతున్న వారి దగ్గరకు వెళ్లి నారని ఎస్ ఐ తెలిపారు. వారి దగ్గర 5 లక్ష ల 26. వేల రూపాయల నగదు, 5. సెల్ ఫోన్ లు, ఒక బైకు ను సీజ్ చేసినట్లు ఎస్ ఐ విజయ్ తెలిపారు. శివన్నొల్ల భాస్కర్. ఉరాడి లాక్మ్మాన్. మిడిగడ్డ శ్రీనివాస్, సతీశ. రాజు అనే వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

## మెడల్ స్కూల్ విద్యార్థులకు సన్మానం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 21): మహేశ్వరం మోడల్ స్కూల్ పదవతరగతి విద్యార్థిని 500 మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భవిష్యత్తులో మీరు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఆశిస్తూ మన మహేశ్వరం మండలానికి ఆదర్శంగా నిలుస్తారని భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాజేష్ భారతీయ జనతా పార్టీ నాయకులు గణేష్ విద్యార్థులు, తల్లిదండ్రులు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

## పక్షులను కాపాడండి: ఘనాటే రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 21):మానవులతో సమానంగా ప్రకృతిలో జంతువులు, పక్షులకు జీవించే హక్కు ఉందని, వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని సామాజిక సంఘకర్త ఘనాటే రాజు అన్నారు. ఈ మేరకు శనివారం రాజు చార్మినార్ వద్ద ఉన్న పావురాలకు ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ. పచ్చని చెట్లను మనం రక్షించుకోవడంతో వాటి కింద జంతువులు, పక్షులు సేద తీరుతాయని అన్నారు. పక్షుల పట్ల బాధ్యత వహించి వాటిని సంరక్షించాలని తెలిపారు. తమ ఇళ్ల పైన పక్షుల కోసం మంచినీరు, ఆహారం ఏర్పాటు చేస్తే వాటికి ఆహార కొరత ఏర్పడదని సూచించారు.

# యోగా తోనే ఆరోగ్య జీవితం : మల్లారెడ్డి

▸▸ యువత యోగా వైపు మొగ్గు చూపాలి : వజ్రేష్ యాదవ్

▸▸ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన హఠయోగ ఆశ్రమం

**కీసర, మేజర్ న్యూస్ (జూన్ 21):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హఠయోగ ఆశ్రమం ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని సాయి భవాని ఫంక్షన్ హాల్లో శనివారం యోగా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై యోగ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ – 72 ఏళ్ల వయసులోనూ నేను ఉత్సాహంగా జీవించడానికీ, శరీరంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికీ కారణం రోజూ చేసే యోగ సాధనే. ప్రతి ఒక్కరూ యోగాను జీవనశైలిగా స్వీకరించాలి" అని సూచించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ –నేటి యువత తమ జీవనశైలి లో యోగాను భాగంగా చేసుకోవాలి. టెన్షన్, ఒత్తిడులను అధిగమించేందుకు యోగం ఎంతో ఉపయోగపడుతుంది. ఆరోగ్యవంతమైన సమాజం కోసం యోగపై యువత, పిల్లల్లో అవగాహన పెంపొందించాలి" అన్నారు.

**యోగా మనస్సు–శరీరం–శ్వాసల మేలికలయం**

హఠయోగ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శంకరాచారి మాట్లాడుతూ – యోగం కేవలం వ్యాయామం కాదు. ఇది మనస్సు, శరీరం, శ్వాసల సమన్వయ శాస్త్రం. దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించేందుకు యోగా బ్రహ్మాస్త్రమ్‌లా పనిచేస్తుంది" అన్నారు. ప్రజల్లో యోగపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

**ప్రముఖుల హాజరు – పెద్ద సంఖ్యలో ప్రజల స్పందన**

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, జవహర్‌నగర్ మాజీ మేయర్లు దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, మేకల కావ్య, టీ పీ సీ సీ కార్యదర్శి గోగూరి దేవేందర్ రెడ్డి, సీఐ సైదయ్య, ఎస్ఐలు ఇద్రిస్ అలీ, బీ మమత, బాలల హక్కుల సమితి సభ్యులు వచన్ కుమార్, గోగుల సరిత, డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, తెలంగాణ రాష్ట్ర చైల్డ్ రైట్ కమిషన్ సభ్యురాలు సరిత వెంకటేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్, జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు రామరావు, జవహర్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్, నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మెన్లు మల్లేష్ యాదవ్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్




యోగాను ఉద్దేశించి మాట్లాడుతున్న యోగ చార్యులు

# మోదీ పాలన అభివృద్ధికి మార్గదర్శి

▸▸ వికసిత్ భారత్ సంకల్ప సభకు మల్లా రెడ్డి పిలుపు ▸▸ రైతు భరోసా నిధులపై ప్రభుత్వంపై మండిపాటు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 21):** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశ అభివృద్ధికి బలమైన దిశలేఖను అందించిన 11 ఏళ్ల పాలనను పురస్కరించుకొని, అలాగే మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పదవీకాలంలో ఏడాది పూర్తైన సందర్భంగా జూన్ 22న ఉదయం 11 గంటలకు సికింద్రాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్స్ లో వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించనున్నట్లు మేడ్చల్ అర్బన్ బీజేపీ అధ్యక్షుడు డా. ఎస్. మల్లా రెడ్డి తెలిపారు. షామీర్‌పేట మండలంలోని తూము కుంటలో శనివారం జిల్లా విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. "మోదీ పాలనలో మహిళా రిజర్వేషన్, రైతులకు పీఎం కిసాన్ పథకం, ఉచిత రేషన్, మెట్రో, ఎంఎంటీఎస్ వంటి ప్రాజెక్టుల ద్వారా దేశం ముందుకు సాగుతోంది. కేంద్రం నుంచి తెలంగాణకు రూ.11 లక్షల కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయి" అన్నారు.

**మల్కాజ్‌గిరి అభివృద్ధికి మద్దతుగా కేంద్ర ప్రాజెక్టులు:**

-50 కోట్లు – హయత్‌నగర్ ఫ్లైఓవర్

-65 కోట్లు – పెద్ద అంబర్‌పేట ఫ్లైఓవర్

-1500 కోట్లు – బోయినపల్లి–మేడ్చల్ జాతీయ రహదారి

-430 కోట్లు – చర్లపల్లి నూతన రైల్వే స్టేషన్

**పారడైజ్–మేడ్చల్ మెట్రో సాధనలో విజయవంతం**

బీజేపీ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అక్రమ కూల్చివేతలు, మూసీ ప్రాజెక్టు పరిధిలో ఇళ్ల తొలగింపులు, దేవాలయాలపై దాడుల విషయంలో ప్రజలతో కలిసి బీజేపీ పోరాడుతుందన్నారు. సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు, ప్రజలు, వారి కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున హాజర య్యేందుకు పిలుపునిచ్చారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప సభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నాయకుడు శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రైతు భరోసాలో కక్షసాధింపు ధోరణి**

**– ప్రభుత్వం సమాధానం చెప్పాలి: మల్లా రెడ్డి**

రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా నిధుల పంపిణీలో ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని డా. మల్లా రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు.

"మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కేవలం మూడు – చింతలపల్లి మండలానికే నిధులు అందించడం ఏమిటి? మిగిలిన మేడ్చల్, దుండిగల్, షామీర్‌పేట, ఘట్కేసర్, మేడిపల్లి మండలాల్లోని వేలాది మంది



రైతులు వర్షాకాల సాగుకు ఎదురుచూస్తున్నారు. వారికి తక్షణమే నిధులు విడుదల చేయాలి," అని డిమాండ్ చేశారు. అసలే ఎన్నో గ్రామాలను మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. కానీ అవి గ్రామీణంగానే ఉన్నాయి. ప్రతి ఇంట్లో ఒక్కో రైతు ఉన్నాడు. వారు పండించిన ధాన్యం, కూరగాయలే నగరాలకు ఆహారంగా మారుతున్నాయి. అలాంటి రైతులకే పథకాలు రాకపోతే, ఇంకెవరికి ఇవి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అంతేకాదు,గత ఎన్నికల్లో మల్కాజ్‌గిరి ఎంపీగా రేవంత్ రెడ్డిని గెలిపించిన ఘనత ఇక్కడి రైతులదే. ఆ అవకాశంతోనే ఆయన ముఖ్యమంత్రిగా ఎదిగారు. ఆ విశ్వాసాన్ని ఆయన మరిచిపోయారు. ప్రజలే త్వరలో తనకు తగిన బుద్ధి చెబుతారు," అంటూ డా. మల్లా రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

# డాక్టరేట్ పట్టా సాధించిన రేగడిమైలారం వాసి

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్ 21):**

కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్ మండల పరిధిలోని రేగడిమైలారం గ్రామానికి చెందిన సి.అనిత డాక్టరేట్ పట్టాను సాధించింది. 'మిత్ర కవిత్వం–సమగ్ర పరిశీలన' అనే అంశంపై ప్రొఫెసర్ చింతకింది కాశీం పర్యవేక్షణలో పరిశోధనతో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్ హుసేన్ ఆమెను అభినందించారు. పేద కుటుంబంలో జన్మించిన సి.అనిత తెలంగాణ ఉద్యమంలో విమలక్క సారథ్యంలో సాంస్కృతిక బృందంలో చేరి ఉద్యమ పాటలు, సాహిత్యంపై మక్కువ కనబర్చి అదే సాహిత్యంపై పరిశోధనతో డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో పాల్పంచుకుంటూ పీహెచ్‌డీ పూర్తి చేసింది. ఈమె ప్రస్తుతం మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖలో పార్ట్‌టైం అధ్యాపకురాలిగా కొనసాగు తోంది. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎ.రవి, ఆర్ట్స్ కళాశాల ఫ్యాకల్టీ ఆఫ్ డీన్ కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ కె.అరుణప్రియ, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రేమ్‌షాగర్, ఎస్.ఎస్.ఎస్ కో–ఆర్డినేటర్ పి.మద్దిలేటి, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రశాంతి, తెలుగు శాఖ అధ్యాపకురాలు ఎం.ఆనంద్, ఎం.సత్యనారా యణరెడ్డి, నరసింహం తదితరులు ఆమెను అభినందించారు.

## శరీరాన్ని మనసును ఏకం చేసేది యోగ

### ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్



యోగ ఆసనాలు చేస్తున్న విద్యార్థినిలు

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్21)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (జగద్గిరి గుట్ట) శామీర్ పేట కళాశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అనిత, ఎన్సిసి కోఆర్డినేటర్ శిల్పారా థోడ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్, ఆధ్యాపకులు విద్యార్థులు యోగ ఆసనాల సాధన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఇష్రత్ మాట్లాడుతూ.... శారీరక,మానసిక ఆరోగ్యానికి యోగ ఎంతో దోహద పడుతుందని అన్నారు. శరీరాన్ని మనసును ఏకం చేసేది యోగాని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి, కల్చరల్ కోఆర్డినేటర్స్ ధనవేనీ, ఆమ్ తుల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాకు విశిష్ట స్థానం కల్పించిన ప్రధాని మోడీ

### ఎంసీ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు తప్పెట్ల నరేందర్ గౌడ్



యోగ ఆసనాలు వేస్తున్న బిజెపి నాయకులు

**శామీర్ పేట,మేజర్ న్యూస్, (జూన్ 21):** అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో కేశవరం గ్రామం సూపర్ సంగీత్ ఫంక్షన్ హాల్‌లో మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు తప్పెట్ల నరేందర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో యోగ గురువు తపట్ల ఆంజనేయులు గౌడ్ గారి పర్యవేక్షణలో పలువురు యోగ ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ....

ప్రపంచవ్యాప్తంగా యోగ దినోత్సవం జరుపుకున్నప్పటికీ భారతదేశంలో యోగాకు భారత ప్రధాని నరేంద్ర మోడీ చాలా విశిష్ట స్థానాన్ని ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి గారు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నాగరాచారి, మాజీ మండల అధ్యక్షులు నంద్యాల శ్రీనివాస్ ,జిల్లా Stమోర్చా ప్రధాన కార్యదర్శి గుగులోత్ వెంకటేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు సింగం విజయలక్ష్మి ,మండల ప్రధాన కార్యదర్శి ఇలా సాగరం శ్రీశైలం ,మండల ఉపాధ్యక్షులు పరమేష్, మహేష్ గారు, ST మోర్చా అధ్యక్షులు వీరేష్ నాయక్ ,బూత్ అధ్యక్షులు బాబు,సురేష్,మల్లెపల్లి రాజు,సూర్య,నవీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### యోగా శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు

## ఆధ్యాత్మిక అభివృద్ధి : ప్రిన్సిపాల్ రంగయ్య



విద్యార్థులు యోగాసనాలు వేస్తున్న దృశ్యం.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 21) :**

యోగా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహద పడుతుందని సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రంగయ్య అన్నారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల పరిధిలోని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువులో ఏకాగ్రత పెంచుకోవడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దొంతి నవీన్, క్యాంపస్ ఇన్చార్జ్ నల్ల అజయ్ కుమార్, ఎంబిఏ ఇన్చార్జ్ విజయ్, ఫిజికల్ డైరెక్టర్ హెడ్ రాజేష్, సంతోష్, విద్యార్థులు ఆధ్యాపకులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

**- ఏకాగ్రత మన ఉల్లాసం పెంపొందించే యోగాని అందరు చేయాలి**
**- యోగా గురు మోటివేషన్ స్పీకర్ మహేందర్ గురు**





శంషాబాద్ , మేజర్ న్యూస్ (జూన్ 21) : ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచి మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో యోగా ఎంతో ఉపయోగపడుతుందని యోగ గురువు మోటివేషన్ స్పీకర్ మహేందర్ గురు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం గణేష్ నగర్ ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగా గురువు మోటివేషన్ స్పీకర్ మహేందర్ గురు సహకారంతో వివిధ యోగాసనాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం కాదని అదే మనసు, శరీరం, ఆత్మను ఏకం చేసే ఒక ప్రాచీన పద్ధతి అని తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సంపూర్ణ ప్రయోజనాలపై అవగాహన కల్పించడానికి ఒక వేదికగా నిలుస్తుంది అని తెలిపారు. యోగాసనాలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ప్రశాంతతను అందిస్తాయని మహేందర్ గురు వివరించారు. ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచి మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో యోగా ఎంతగానో సహాయపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి దయనందిన జీవితంలో యోగా ఎంత ముఖ్యమైనదో తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పాఠశాలలను నిర్వహించడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల్లో శారీరక మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడం చాలా అవసరమని యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది క్రమశిక్షణ ఏకాగ్రత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఒక శక్తివంతమైన సాధనం అన్నారు. విద్యాసంస్థల్లో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం ప్రోత్సహిస్తామని యోగా గురు మహేందర్ గురుకు 40 వారికి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నవయుగ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏరువ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో యోగా వేడుకలు పురపాలక పరిధిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్లే గ్రౌండ్లో యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా డే వేడుకల సందర్భంగా మినీ స్టేడియంలో యోగాసనాలు నిర్వహించడం జరిగిందన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ యోగ సాధన ప్రతినిత్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ డి వెంకటేష్ గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఇతర సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దైనందిన జీవితంలో యోగ ఎంతో ముఖ్యమైనది పురపాలక మాజీ వైస్ చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి. మానవుని దైనందిన జీవితంలో యోగ ఎంతో ముఖ్యమైనదని సుష్మ మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా వేడుకలను పురస్కరించుకొని యునాని వైద్యురాలు జయశ్రీ ఆధ్వర్యంలో మహిళా మండలి హాల్లో యోగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా సుష్మ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగ ముఖ్య సాధనంగా మారాలని అన్నారు. యోగా ద్వారా ఏకాగ్రత తో పాటు ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో ఉపయోగపడుతుందని వారన్నారు. యోగ కేవలం వ్యాయామం మాత్రమే కాదని క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఒక శక్తివంతమైన సాధనమని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి గౌరవం తీసుకొచ్చిన యువకుడు

**- కవ్వగూడలో కుక్కల బాలు ముదిరాజ్ సేవా కార్యక్రమం**
**- విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ**
**- గ్రామస్థుల ప్రశంసలు పొందిన సేవా భావం**



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 21) : శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామంలో యువకుడు కుక్కల బాలు ముదిరాజ్ శనివారం ఉదయం తన వార్షిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు, పెన్సిలులు, పలుకులు వంటి విద్యా సరఫరా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల చైర్మన్ సాయిప్రియ, మహిళా సంఘం అధ్యక్షురాలు, సభ్యులు, ఉపాధ్యాయ బృందం, మాజీ ఎంపీటీసీ రొడ్డ నాగేశ్, మాజీ వార్డ్ సభ్యులు రొడ్డ సత్తయ్య, మామిళ్ల కృష్ణ, రొడ్డ రాజు, ప్రభాకర్, నవీన్, విద్యార్థులు, బాలు ముదిరాజ్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు లిఈ సందర్భంగా కుక్కల బాలు ముదిరాజ్ మాట్లాడుతూ,లి
గ్రామంలో చదివే ప్రతి విద్యార్థికి చిన్నవయసులోనే ప్రోత్సాహం అవసరం. మంచి విద్య ద్వారా వారు జీవితంలో ఎదిగి, మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి. ఆ ఆశయంతోనే ప్రతి సంవత్సరం నా వంతు సాయంగా ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాను. ఇది నా బాధ్యతగా భావిస్తున్నాను" అని అన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రి అందించి, వారి లోనున్న సత్తాను వెలికి తీయాలనే సంకల్పంతో బాలు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని గ్రామ ప్రజలు హృదయపూర్వకంగా అభినందించారు. ఈ యువకుడి సేవా దృక్పథం అందరికి ఆదర్శంగా నిలవాలి. గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చే యువత అవసరం. బాలు ముదిరాజ్ తలపెడుతున్న విద్యా పట్ల ఆత్మీయత అభినందనీయం" అని గ్రామ పెద్దలు తెలిపారు. చిన్న వయసులోనే పెద్ద మనసుతో సేవలో ముందుంటూ, గ్రామానికే గౌరవం తీసుకొస్తున్న బాలు ముదిరాజ్ సేవా పయనం యువతకు ప్రేరణగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి : ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్

**- దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్**
**- ఆపరేషన్ కగార్ ను ఆపాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూన్ 23న ఛలో రాజ్ భవన్**




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 21) :దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే మావోయిస్టుల, అమాయక గిరిజనులపై క్రూర దాడులు జరిపి భయానక నరమేధాన్ని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని అఖిలభారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్ ) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్ అన్నారు. శనివారం ఏఐవైఎఫ్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ సమితి ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ అమాయక గిరిజనులైన మావోయిస్టులపై దాడులు ఆపి వారితో కేంద్రం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూములను అంబానీ, అదానీ వంటి బడా కార్పొరేట్లకు అప్పగించే కుట్రలో భాగమే ఆపరేషన్ కగార్ అని వారు విమర్శించారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం జరిపిన మావోయిస్టుల హత్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో నిష్పక్షపాత విచారణ చేపట్టాలన్నారు. శాంతిభద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తుందని మండిపడ్డారు. డెడ్లైన్ విధించి మావోయిస్టుల సంస్థలను అంతం చేస్తామంటూ కేంద్రం ప్రకటించడం వెనుక ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండాను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నట్లు వారు ధ్వజమెత్తారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. శాంతిభద్రతల సమస్యగా చూడటం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మావోయిస్టులతో చర్చలెందుకు జరపడం లేదని ప్రశ్నించారు. చర్చలు జరపకుండా వారిని చంపడం ఫాసిస్టు ప్రభుత్వ లక్షణమని విమర్శించారు. ఉగ్రవాదుల సమస్య పరిష్కారానికి పాకిస్తాన్తో సంప్రదింపులు జరుపుతున్న మోడీ ప్రభుత్వం రాజకీయ సమస్య పరిష్కారానికి మావోయిస్టులతో చర్చలెందుకు జరపడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించిన గత ప్రభుత్వాలు ఎలా అయితే గద్దెదిగాయో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వానికి కూడ అదే గతి పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అజయ్, శ్రీకాంత్,రాజేష్, ధర్మ, సంజయ్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఏలాక్కగుడేంలో ఘనంగా యోగ దినోత్సవం



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:21): మండల పరిధిలోని ఎల్కాగుడలో శనివారం నాడు ఘనంగా యోగా దినోత్సవము జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజు ఒక గంట సేపు ఈ యోగా చేయాలన్నారు. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో మానసికంగా శారీరకంగా మనిషి దృఢంగా ఉండాలంటే యోగా చేయాలన్నారు. యోగా సాధన వల్ల మనకు ఎన్నో లాభాలు ఉన్నాయి అని ఆయన అన్నారు. ఏదిఏమైనా ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉండాలంటే యోగా చేయాలన్నారు. గ్రామానికి చెందిన చిన్నారుల తో కలసి యోగాసనాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం పి ఓ హనుమంత్ రెడ్డి. వినోద్. దే ఓ జి. పంచాయతీ కార్యదర్శి రవీందర్. బందయ్య. యాదిరెడ్డి. అంకం శేకర్. లక్ష్మి కాంత రెడ్డి. హనుమంత్ రెడ్డి. లు తదితరులు పాల్గొన్నారు

## కులం పేరుతో దూషించిన వ్యక్తి పై చర్యలకు ఎస్సీ ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదు



నందిగామ, మేజర్ న్యూస్ ( జూన్ 21): నందిగామ మండలం మోతుకుల గూడెం గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు వానరాశి నర్సింహులు తనను గ్రామానికి చెందిన జెట్ట శంకరయ్య, అతని కుమారుడు జెట్ట రవి, అతని అన్న కుమారుడు జెట్ట హరీష్ లు కులం పేరుతో దూషించారని హైదరాబాద్ లోని ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఈ నెల 4న మోతుకుల గూడెం లో జరిగిన రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులు, మాజీప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల సమక్షంలో బహిరంగంగా తనను కులం పేరుతో దూషించి అవమానపరిచి, బెదిరించిన సంఘటనపై నందిగామ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో న్యాయం కొరకు కమిషన్ దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా బాధితుడు నర్సింహులు మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ అధికారులు, గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధుల సమక్షంలో తనకు జరిగిన అన్యాయం, అవమానం పై స్థానిక నందిగామ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు పోలీసులు అతనిపై, అతని కుమారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయలేదని, ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై కమిషన్ ను ఆశ్రయించినట్లు తెలిపాడు. తనకు సంబంధం లేని జెట్ట శంకరయ్య గత 20 రోజుల నుండి తనను అనేక రకాలుగా భయబ్రాంతులకు గురిచేస్తూ మళ్ళీ మళ్ళీ కులం పేరుతో అవమానిస్తూ వేదనకు గురిచేయడం పై ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోకపోవడం పట్ల , కేసు నమోదు చేయకుండా ఉదాసీనతగా వ్యవహరించడం పై తగిన చర్యలు చేపట్టి న్యాయం జరిగేలా చూడాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ ను కోరినట్లు బాధితుడు నర్సింహులు తెలిపాడు.



# కొడంగల్ అభివృద్దే సీఎం రేవంత్ ధ్యేయం

**▸▸ పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి**

**▸▸ రూ.300 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 21) :

కొడంగల్ సమగ్ర అభివృద్ధితో మాడల్‌గా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. కొడంగల్ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం రూ.300 కోట్లు మంజూర్ చేయడంతో శనివారం శంకుస్థాపనలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొడంగల్ ప్రాంత ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కొడంగల్ ప్రాంత అభివృద్ధిపై ఫోకస్ పెడుతూ నిధులు మంజూర్ చేయడం జరుగుతుందన్నారు. సిరిసిల్లా, గజ్వేల్‌కు ధీటుగా కొడంగల్ ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంజూరైన రూ.300 కోట్లతో తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కొడంగల్ మున్సిపల్ అభివృద్ధికి ప్రజలు, పార్టీలకతీతంగా ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్



కటకం శివకుమార్‌గుప్త, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ కృష్ణంరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, పట్టణాధ్యక్షుడు నయీమ్, వర్కింగ్ ప్రసిడెంట్ దాము, మాజీ కౌన్సిలర్‌లు శంకర్‌నాయక్, మధుసూదన్‌యాదవ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులు రెడ్డి శ్రీనివాస్, జీ.రాము, కృష్ణంరాజు, రమేశ్, అశ్వాక్, ఓం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి పంటలతో రైతులు చల్లంగా ఉండాలి

**▸▸ మంబాపూర్‌లో రైతులకు కంది విత్తనాలు పంపిణి చేసిన**

**▸▸ కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి**

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 21):**

పాడి పంటలతో రైతులు చల్లంగా ఉండాలని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామ శివారుల్లోని రైతు వేధికల్లో వ్యవసాయ ఏఈఓ చంద్రకళతో కలసి రైతులకు ఉచిత కంది(కిట్) విత్తనాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కంది పంట సాగుచేసే రైతులు మాత్రం ఈ విత్తనాలు తీసుకెళ్లాని పదే పదే కోరారు. మండలంలో కంది విత్తనాలు రైతులకు సరిపోని పక్ష్యంలో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి చర్చించి మరి కొంత మంది రైతులకు కంది విత్తనాలు అందేల కృషి చేస్తానన్నారు. పత్తి, వరి రైతులు కంది విత్తనాలు తీసుకుంటే వ్యవసాయ అధికారులు ఆన్‌లైన్‌లో రికార్డులు చేయడం వల్ల భవిష్యత్తుల్లో ఇబ్బందులు వస్తాయని, అవసరం ఉన్న రైతులు మాత్రమే కంది విత్తానాలు తీసుకోవాలని తెలియచేశారు. మంచి దిగుబడితో పాటు రైతులు లాభాలల్లో ఉండటానికి ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు వేయడం జరుగుతుందన్నారు. విత్తనాలు తీసుకున్న రైతులు పంటలను పరిశీలించడానికి పంట పోలాలకు వ్యవసాయ అధికారులు కూడ రావడం జరుగుతుందన్నారు. ఇది రైతుల పక్షపాతి ప్రభుత్వ మని గుర్తు చేశారు. ఖరీఫ్‌లో ప్రతి రైతు పంటల సాగుకోసం అప్పు సప్పు చేయకుండా రైతు భరోసా పథకం ద్వార ఎకరాకు రూ.12వేలు నగదును రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా పెద్దేముల్ మండల కేంద్రంలో కూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఈఓ వినయ్‌తో



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో రైతులకు కంది విత్తనాలు పంపిణి చేస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి

కలసి విత్తనాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ మిటి అధ్యక్షుడు మైపూస్, రైతులు శ్రీనివాస్, లక్ష్మప్ప, కొనేరు ఆసంతయ్య, ఎండి అంబాద్, శాకముల పాపయ్య, చంద్రప్ప, రాజు,నిసార్ భీమప్ప, రాములమ్మ, లింగప్పతో పాటు రెగోండి , రుక్మాపూర్, మంబాపూర్,చైతన్యనగర్, దుగ్గాపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు పాల్గోన్నారు.



# మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

**ఇందిరమ్మ మహిళా పథకం కింద మైనార్టీ మహిళలకు 200 మిషన్లు - వజ్రేష్ యాదవ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్ 21):

తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అందిస్తున్న ఇందిరమ్మ మహిళా పథకం కింద మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు ఉచితంగా అందించిన 200 కుట్టు మిషన్లను శుక్రవారం నాగారంలోని ప్రభుత్వ మైనార్టీ బాలికల పాఠశాలలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ –“మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. కుట్టు మిషన్లు అందించడంతో వారి జీవన ప్రమాణం మెరుగవుతుంది. వృత్తిపరమైన నైపుణ్యాల అభివృద్ధికి ఇది దోహదపడుతుంది. నిరుద్యోగ మహిళలకు ఇది మంచి అవకాశమవుతుంది,” అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్



గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ బుద్దీన్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కోల కృష్ణ యాదవ్, ముప్పా రామారావు, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మామిడ్ల ముత్యాలు యాదవ్, యాష్కి శంకర్ గౌడ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, సాయిపేట్ శ్రీనివాస్, ఘట్కేసర్ మాజీ ఛైర్మన్ మల్లి పావని జంగయ్య యాదవ్, నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనుబంధ సంఘాల నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మైనార్టీ సోదరులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం..

**రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్**



**వికారాబాద్, మేజర్‌న్యూస్(జూన్21):**

ఆరోగ్యం కోసం యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్‌లోని ఇమ్రాన్ జిమ్‌లో ఆయన సూర్య నమస్కారాలు, యోగా ఆసనాలు చేశారు. యోగా చేసి అందరిని ఉత్సహపరిచారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ... ప్రతి రోజు యోగా అలవాటు చేసుకుంటే విజయాలన్నీ చేకూరుతాయన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆర్యోగంతోపాటు మనసిక ప్రశాంతత ఉంటుందని శుభప్రద్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిమ్ ట్రైనర్ ఇమ్రాన్, పద్మాకర్, శంకర్, సాయి కుమార్, కిషోర్, విష్ణు, మహేష్, అశ్వక్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ఆరోగ్యకర జీవనశైలికి యోగా మార్గదర్శి: డా. ఉమా గౌరీ**




**అంతర్జాతీయ యోగా దినోత్సవంలో కలెక్టరేట్ ఉద్యోగులు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (జూన్ 21):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారిణి డా. సీ ఉమా గౌరీ నాయకత్వంలో జిల్లా యంత్రాంగ సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,

“యోగాను జీవనశైలిలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక శ్రేయస్సును సాధించవచ్చు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితం కోసం యోగాను అలవాటుగా మార్చుకోవాలి” అంటూ ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్యాధికారులు డా. శోభ, డా. సత్యవతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా. శ్రీదేవి, డా. మల్లేశ్వరి, డా. గీతా ప్రసాద్, డా. చంద్రకల, డా. వినోద్, శ్రీమతి మంజుల రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అయుష్ కార్యక్రమ పర్యవేక్షకురాలు డా. శ్రీవల్లి, ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి డా. జంగయ్య, వైద్యాధికారి డా. శ్రీదేవి, యోగా ఇన్‌స్ట్రక్టర్ జ్యోత్స్న, కలెక్టరేట్ సిబ్బంది సంతోష్‌తో పాటు ఆరోగ్యశాఖలోని అన్ని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.



# యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి

## జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి








ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 21): యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసు కోవాలి అని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవం లో భాగంగా ఆమనగల్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, పట్టణంలోని కోర్టు ఆవరణలో ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప ,ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మార్కెట్ చైర్ పర్సన్ గీత, ఎంపీడీవో కుసుమ మాధురి , కార్యాలయ సిబ్బంది నాయకులు, కోర్టు సిబ్బంది న్యాయవాదులు యోగ సాధన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తనువు, మనసు, ఆత్మను ఏకం చేసే శక్తి కేవలం యోగాకు మాత్రమే ఉందని, నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత దేశ వారసత్వ సంపద అయిన యోగాను విశ్వవ్యాప్తం చేశారని, నేడు ప్రపంచంలోని 182 దేశాలలో యోగ అధికారికంగా నిర్వహించబడుతుందని అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం భారతానికి దక్కిన గౌరవ మనీ ఋగ్వేదం యోగ విశిష్టతను గొప్పదనాన్ని చెబితే దానిని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వవ్యాప్తం చేశారన్నారు.ప్రజలను యోగాపట్ల చైతన్యవంతులను చేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయుటకు యోగా దోహదపడుతుందని అన్నారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యము, ఆనందము రెండూ సిద్ధిస్తాయని, తద్వారా పౌరులు దైనందిన కార్యక్రమాలలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు వెళ్లవచ్చునని సూచించారు. యోగాయే శరీరానికి దివ్య ఔషధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వినోద, వివిధ పార్టీల నాయకులు, యాట నరసింహ, అర్జున్ రావు, విజయ్, జగన్ విజయరాథోడ్, సురేష్, రమేష్ ,కుమార్ ,రవి, సుందరీ శేఖర్, బిజెపి నాగర్ కర్నూల్ కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్, బిజెపి తాలూకా కో కన్వీనర్ గోరటి నరసింహ, మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రం రెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు యోగ సాధన చేయాలి... కమిషనర్ సరస్వతి

## 100 రోజుల ప్రణాళికలో 20వ రోజు యోగా దినోత్సవం





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 21): కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా 20వ రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సరస్వతి మాట్లాడుతూ... యోగా కేవలం వ్యాయమం మాత్రమే కాదు, శరీరం ఆత్మ మధ్య సమన్వయాన్ని సాధించే ఒక జీవనం యోగ అన్నారు. యోగ ద్వారా మానసిక శారీరక శ్రేయస్సు తోపాటు పర్యావరణ సామరస్యాన్ని పెంపొందించే ఉద్దేశ్యం, స్థిరమైన జీవనం అన్నారు. పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలతో అనుసంధానించడం యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలన్నారు. అదేవిధంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ స్టాల్ ను కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ శ్యాంసుందర్, డీ ఈ వెంకన్న, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, టీఎంసి శంకర్, ఈఈ మౌనిక, వార్డ్ ఆఫీసర్లు శానిటేషన్ సిబ్బంది, ఆర్పీలు, ఎస్ హెచ్ జి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో విద్యార్థుల ఆరోగ్యం మెరుగు

## నారాయణ స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 21):యోగా వలన ఆరోగ్యం, మానసిక సమతుల్యత మెరుగుపడుతుందని నారాయణ స్కూల్ జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జల్ పల్లి పురపాలిక, శ్రీరామ కాలనీ నారాయణ స్కూల్ లో శనివారం యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులచే అనేక యోగాసనాలు చేయించారు. ఉదయం ప్రార్థన అనంతరం విద్యార్థులు యోగాసనాలు వేసి అందరిని అలరించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ జి ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు, కోఆర్డినేటర్లు సృజన్ రాథోడ్, ప్రియాంక ముఖ్య అతిథులుగా పాల్గొని, విద్యార్థులకు యోగాసనాల ప్రాముఖ్యతను తెలిపారు.యోగాసనాలు చేయడం వలన శరీర దృఢత్వంతో పాటు, మానసిక వికాసం ఏర్పడుతుందని, ఏదో సంపతి పెరుగుతుందని, ఒత్తిడిని తగ్గిస్తుందని విద్యార్థులకు సూచించారు. యోగాసనాలు చేసిన విద్యార్థులను ఏజీఎం రవీంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్, డీన్ హరిబాబు, ఏఓ రవిబాబు, వైస్ ప్రిన్సిపల్, స్నేహ, హరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

### మిలింద్ ప్రకాశన్ అధినేత శృతి కాంత్ భారతికి సత్కారం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హిందీ ప్రచార సభ హైదరాబాద్ విశేష అధికారి, మిలింద్ ప్రకాశన్ అధినేత శృతికాంత్ భారతి కేంద్ర బొగ్గుగనుల మంత్రిత్వ శాఖ హిందీ సలహాదారుడిగా జరిగిన ఎంపికను భారత ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా హిందీ ప్రచారసభ( హైదరాబాద్) జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగినది.

# అస్మత్ గ్రామంలో నేడు నర్ల బిక్షపతి సంతాప సభ

- హాజరుకానున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ
- జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య పిలుపు



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 21) : మండల పరిధిలోని అస్మత్‌పూర్ గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ కామ్రేడ్ నర్ల బిక్షపతి సంతాప సభను నేడు సాయంత్రం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి రావుల జంగయ్య తెలిపారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ కామ్రేడ్ నర్ల బిక్షపతి సంతాప సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు. కావున మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యల్లో హాజరు కావాలని కోరారు.

# ఫినోమ్ యోగా దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, మేజర్ న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రముఖ హెచ్ఆర్ టెక్నాలజీ కంపెనీ ఫిఫినోమ్ దేశవ్యాప్తంగా ఉన్న కార్యాలయాల్లో %-% లివిశాఖపట్నం, హైదరాబాద్ (హైటెక్ సిటీలోనే), బెంగళూరులో %-% 1100 మందికి పైగా ఉద్యోగులతో యోగా, ధ్యానం కార్యక్రమాలు నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా ఫినోమ్ ఉద్యోగుల ఆరోగ్యానికి, మానసిక శాంతికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నట్లు చూపించింది.
ఫినోమ్ మేనేజింగ్ డైరెక్టర్ నాంచారయ్య బాయిరెడ్డి నేతృత్వంలో, సంస్థలో మానసిక ఆరోగ్యాన్ని ముఖ్యంగా పరిగణిస్తున్నారు. కొత్తగా జాయిన్ అయ్యే ప్రతి ఉద్యోగి మొదటి రోజే ధ్యానం చేసి ఆ తర్వాత పనిలో చేరతారు.
ఈ సందర్భంగా లిఫినోమ్ హెచ్ఆర్ %d% టాలెంట్ అక్విజిషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండిలి మాట్లాడుతూ,..."ఈ వేగమైన టెక్ ప్రపంచంలో ఉద్యోగుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడటం చాలా అవసరం. మంచి పని చేయాలంటే మనసు ప్రశాంతంగా ఉండాలి. అందుకే యోగా, ధ్యానం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం," అని తెలిపారు.ఒత్తిడితో కూడిన కార్పొరేట్ ప్రపంచంలో, ఫినోమ్ సంస్థ ఉద్యోగుల ఆరోగ్యాన్ని ముఖ్యం చేస్తూ, మంచి వాతావరణాన్ని కల్పిస్తోంది. టెక్నాలజీతోపాటు శాంతిని కూడా సమతూకంగా కొనసాగిస్తూ, సంస్థ వేగంగా ఎదుగుతున్నా, లోపలి సంతోషాన్ని కూడా సమానంగా ప్రోత్సహిస్తోంది.

### ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యంలో పేదలకి ఆహార పదార్థాలు పంపిణీ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 21)ఆమనగల్ మండల పరిధిలోని కొనాపూర్ గ్రామంలో శనివారం ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యంలో పేదలకి ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆల్ఫా ఒమేగా సంస్థ దైవ సేవకులు కిరణ్ ఏలీజా మాట్లాడుతూ. పేదలకి సేవ చేయటం యేసు ప్రభువు మాకు ఇచ్చిన అవకాశమని వారు పేర్కొన్నారు.పేదలకి , అనాథలకి, బలహీనులకి యేసు ప్రభువు చేసిన పరిచర్యను వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిరుపేదలైన ప్రజలకు ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కట్ట రవి మరియు విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 21): బడంగ్ పేట్ లార్డ్స్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాఘవేందర్ కాలనీ, శివనారాయణపురం కాలనీలలో ఉన్నటువంటి లార్డ్స్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద 1893 సర్వమత సమయంలో యోగాను ప్రపంచానికి పరిచయం చేశారని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ సంస్థ యజమాన్యం ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బైర్ల శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... యోగా అనేది ఒక మతం కాదు,ఇది ఆరోగ్యకరమైన శరీరంలో ఆరోగ్యకరమైన మనస్సును లక్ష్యంగా చేసుకునే జీవన విధానం యోగ ప్రాముఖ్యత అన్నారు. యోగ గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, భానురు శ్రీనివాసరెడ్డి, ఇన్చార్జి రేఖా సాగర్, విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యోగ విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందినది

## ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా బాలాపూర్ లో ఘనంగా యోగా కార్యక్రమం



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 21): యోగ శారీరక, మానసిక ఆరోగ్యానికి మేలుకొలిపే సాధనగా విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందినదినీ యోగ గురువు అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా యోగా కార్యక్రమం ఘనంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఉద్యోగ గురువు నవారు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యోగా కార్యక్రమంలో బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు టీచర్లు వివిధ రాజకీయ నాయకులు పాల్గొని యోగ యొక్క ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ప్రత్యేకంగా యువతలో ఆరోగ్య చైతన్యం పెంపొందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి మేలు జరిపే సాధనగా విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలియజేశారు. రోజు రోజుకు ఒత్తిడి మానసిక సమస్యలు పెరుగుతున్న ఈ కాలంలో యోగా మనిషికి శాంతి స్థిరత్వాన్ని కలిగించే మార్గంగా నిలుస్తుందని అన్నారు. యోగ దీనివల్ల శ్వాస నియంత్రణ శరీర దృఢత్వం, ఆత్మస్థైర్యం పెంపొందిస్తాయి. యోగా సాధన ద్వారా జీవన నైపుణ్యాలు మెరుగుపడతాయి అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో యోగా పట్ల అవగాహన పెంచడానికి చేసిన ఈ ప్రయత్నం అందరి మన్ననలు పొందారు. వచ్చే సంవత్సరాల్లో మరింత విస్తృతంగా మరిన్ని ప్రాంతాల్లో ఈ తరహా కార్యక్రమలు నిర్వహించాలని నిర్వాహకులు తెలిపారు.

## ఈనెల27న మార్కెట్ కమిటీ దుకాణ సముదాయం ప్రారంభోత్సవం



ఆమనగల్లు, మేజర్ న్యూస్, (జూన్ 21): ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో శనివారం మార్కెట్ చైర్ పర్సన్ గీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం పలు విషయాలపై చర్చించారు మార్కెట్ యార్డ్ లో కొత్తగా నిర్మించిన ఎనిమిది (8) కమర్షియల్ దుకాణల సముదాయం ప్రారంభోత్సవ విషయంపై కమిటీ సభ్యులతో చర్చించి ప్రారంభోత్సవానికి నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 27 తేదీన ఉదయం10 గంటల 30 నిమిషాలకు దుకాణలు ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మార్కెట్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు. అంజయ్య గుప్తా, వెంకట్ రెడ్డి, వస్పుల శ్రీశైలం, తాళ్ల రవీందర్ , జిల్లా రమేష్ గౌడ్ కండె పాండురంగయ్య, జంగయ్య గౌడ్ , నాగిళ్ల యాదయ్య, సంపత్ కుమార్, నరేష్ నాయక్ శ్యామ్ సురేందర్ రెడ్డి, అజీమ్ పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా యోగా డే

### ప్రతి ఒక్క భారతీయుడు రోజు ఒక గంట సేపు యోగా చేయాలి





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 21): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల నంది హిల్స్ కాలనీలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి హాజరై యోగ లో కలిసిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో పుట్టిన యోగాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన రోజు అయినందున మనం ఎంతగానో గర్వించాలని, అలాగే యోగా చేయడం వల్ల మన శరీరంలో ఎలాంటి రోగాలు లేకుండా నివారించుకోగలుగుతామని పేర్కొన్నారు. ప్రతి ఒక్క భారతీయుడు రోజు గంట సేపు యోగా చేయాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి. ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, దేశాన్ని తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, మన్యేం రవీందర్ రెడ్డి ప్రభాకర్ చారి కాలనీవాసులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగ వన్ ఎర్త్... వన్ హెల్త్ అంతర్జాతీయ యోగ డే

▶▶ రకరకాల యోగ ఆసనాలు ప్రదర్శించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత

▶▶ బడంగ్ పేట్ డిగ్రీ కళాశాలలో యోగా దినోత్సవం వేడుకలు





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 21): ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా బడంగ్ పేట్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ ప్రసాదు వహించారు. ఈ యోగాలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. యోగ ఆసనాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ ప్రసాదు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యోగాభ్యాసం చేయడంవల్ల అనేక శారీరక మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. ఎన్ఎస్ఎస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ వారు వారం నుండి యోగా ఆసనాలు సూర్య నమస్కారాలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## శారీరక ఆరోగ్యానికి యోగా అవసరం

### -మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 21) : శారీరక ఆరోగ్యానికి యోగా అవసరమని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. యోగా దినోత్సవం పురస్కరించుకుని శనివారం కేవీఆర్ గ్రౌండ్‌లో బీజేపీ నాయకులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు యోగా చేయడం వల్ల శక్తి లభిస్తుందని, శరీర దృడత్వాన్ని పెంచుతుందన్నారు. బరువు తగ్గడానికి యోగా ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులుగౌడ్, శర్వలింగం, ఇంద్రాసేనారెడ్డి, పత్తి సత్యనారాయణ, శ్రీనివాస్, జయశంకర్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది :మార్కెట్ చైర్ పర్సన్ గీత



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 21) తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత తెలంగాణ ప్రజల గుండెల్లో ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ శాశ్వతంగా నిలిచిపోతారని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి దిశా నిర్దేశం గావించి తెలంగాణ జాతిపితగా ఖ్యాతి గడించినట్లు ఆమె కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవరణలో ఉన్న జయశంకర్ విగ్రహానికి ఎంపీడీవో కుసుమ మాధురి, ఎంపీ ఓ వినోద, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషిని ఆమె కొనియాడారు, తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర ఎంతో కీలకమన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు, యాట నరసింహ, మంగ్లీ రాములు, మానయ్య, విజయ్, మల్లయ్య ,జగన్ ,విజయ రాథోడ్, రమేష్ , సురేష్, కృష్ణ ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు

## వివిధ అంశాలపై కమిషనర్ సరస్వతికి కాంగ్రెస్ పార్టీ తరపున వినతి

★బోనాల పండుగ లోపు పరిసరాల ప్రాంతాల్లో శుభ్రం, వీధిలైట్లు పూర్తిస్థాయిలో ఉండాలి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 21): బోనాల పండుగ వివిధ ప్రాంతాల్లో ఆలయాల వద్ద పరిసర ప్రాంతాలలో శుభ్రం, వీధిలైట్లు పూర్తిస్థాయిలో ఉండేటట్లు చూడాలని కాంగ్రెస్ పార్టీ తరపున కమిషనర్ సరస్వతికి వినతి అందజేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో వచ్చే బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి పలు అమ్మవారి ఆలయాలలో పరిసర ప్రాంతాలు శుభ్రం, వీధిలైట్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి తో కలిసి గడ్డిఅన్నారం మార్కెట్ డైరెక్టర్ బడంగ్ పేట్ అధ్యక్షులు బొయపల్లి గోవర్ధన్ రెడ్డి, అందుకు తగిన నిధులు మంజూరు చేయాలని కోరుతూ బి ఎం సి కమిషనర్ సరస్వతికి వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా కార్పొరేషన్ పరిధిలో అమ్మవారి గుడులకు వెళ్లే రహదారులు మరమ్మతులు చేయాలని, తదితర అంశాలపై పలు జాగ్రత్తలు తీసుకోవాలని వినతి పత్రంలో తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ సరస్వతి తప్పకుండా రాబోవు బోనాల పండుగ కి సంబంధించి అన్ని ముందస్తు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## తండ్రి మందలించాడని అక్కాచెల్లెలు ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న అక్కచెల్లెల్ల ( ఫైల్) పోటో

జల్‌పల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 21): క్రమశిక్షణతో ఉండాలని, ఒకే అబ్బాయిని ఇద్దరు ప్రేమించవద్దని తల్లిదండ్రులు మందలించినందుకు అక్కాచెల్లెలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలాపూర్ పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలాపూర్ సీఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం బెంగళూరుకు చెందిన వెంకటేష్, రమణమ్మ భార్యభర్తులు. వెంకటేష్ రక్షణ శాఖలో ప్రైవేట్ కాంట్రాక్టర్ వర్కు చేస్తుంటాడు. మూడు నెలల క్రితం ఆర్‌సీఐలో పనిదొరకడంతో మాల్లాపూర్‌లోని శుభాదయ కాలనిలో భార్య రమణమ్మ ఇద్దరు కూతుళ్ళు వెన్నెల (17), అఖిల(15)తో నివాసం ఉంటున్నారు. ఇద్దరు కూతుళ్ళు బెంగళూరు ఇంటర్ చదివారు. పెద్దమ్మాయి మూడు నెలల క్రితం ఇంట్లో నుండి పారిపోయి ప్రేమించిన ఓ యువకుడితో వెళ్లి పోయింది. అనంతరం నీకు వయస్సు లేదు కులాంతర వివాహం వద్దు అని మందలించారు. కానీ ఇద్దరు కూతుళ్లు ఒకే అబ్బాయిని ప్రేమించడంతో పెద్దల సమక్షంలో మాట్లాడుకుని ఇంటికి తీసుకరావడం జరిగింది. అప్పటి నుండి అక్క చెల్లెలె ఇద్దరు కూడా అమ్మనాన్నల మాటలు వినకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. మీరు మంచిగా చదువుకోండి అని, ఈవిధంగా చేయడం మంచిది కాదని కూతుళ్లను మందలించడంతో శనివారం తండ్రి పనికి వెళ్లిడంతో ఇద్దరు అక్కచెల్లెలు కిటికి పైన ఉండే వెంటిలేటర్ గ్రిల్‌కు చున్నీలతో ఉరివేసుకుని ఆత్మహత్య చే సుకున్నారు. తల్లిషాపు నుండి వచ్చి తలుపు తట్టగా తీయకపోవడంతో స్థానికుల సహాయంతో తలుపులు పగలగొట్టి చూడగా ఇద్దరు ఊరి వేసుకుని మృతి చెంది ఉన్నారు. స్థానికులతో సమాచారం అందుకున్న బాలాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్త ఉస్మానియా ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.